వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 132 విశాఖపట్నం, 03 మార్చి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఉమ్మడి లక్ష్యం కోసం సంఘటిత మవుదాం: జి-20 దేశాలకు ప్రధాని పిలుపు



**విజయవాడ, (పీఐబీ):** గురువారం జరిగిన జి-20 విదేశాంగమంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో సందేశమిచ్చారు. జి-20 అధ్యక్ష బాధ్యతలు నెరపుతున్న భారత దేశం 'ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' భావను ఎంచుకోవటానికి కారణాన్ని ప్రస్తావించారు. లక్ష్య నిర్దేశం లోనూ, కార్యాచరణలోనూ ఐక్యమత్యపు అవసరాన్ని ఈ భావన నొక్కి చెబుతుందన్నారు. ఉమ్మడి లక్ష్య సాధనకోసం అందరూ దగ్గరవటమనే స్ఫూర్తిని ఈరోజు సమావేశం ప్రతిబింబిస్తున్నదన్నారు.

నేటి ప్రపంచంలో బహుళ పక్ష వాదం సంక్షోభంలో పడినమాట నిజమని అందరూ ఒప్పుకోవాల్సిందేనన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత రెం వచ్చిన ప్రపంచ పాలన అనే నిర్మితి రెండు విధులు నిర్వర్తించాల్సి ఉందని, పోటీ ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించటం ద్వారా భవిష్యత్ యుద్ధాల నివారణ వాటిలో మొదటిదని, ఉమ్మడి ప్రయోజనాల మధ్య అంతర్జాతీయ సహకారం సాధించటం రెండోదని అన్నారు. గత కొద్ది సంవత్సరాల్లో ఎదురైన అనుభవాలు - ఆర్థిక సంక్షోభం, వాతావరణ మార్పు, కరోనా సంక్షోభం, తీవ్రవాదం, యుద్ధాలు చూస్తుంటే ప్రపంచ పాలన తన రెండు విధులలోనూ విఫలమైందని రుజువైందని ప్రధాని అన్నారు. ఈ విషాదకర వైఫల్యం ఫలితాలను ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలే ఎదుర్కుంటున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. అనేక సంవత్సరాల పురోగతి అనంతరం ఈరోజు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో వెనకడుగు వేసే ప్రమాదంలో ఉన్నామని గుర్తు చేశారు. అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలు తట్టుకోలేనంత రుణం ఊబిలో ఉండి తమ ప్రజలకు ఆహార, ఇంధన భద్రత కల్పించటానికి కష్టపడుతున్నాయన్నారు. ఇవే దేశాలు ఒకప్పుడు ధనిక దేశాల వలన ఏర్పడిన గ్లోబల్ వార్మింగ్ బాధిత దేశాలేనని చెబుతూ, అందుకే జి-20 అధ్యక్ష బాధ్యతల్లో భారతదేశం ఈ సమస్య బారిన పడిన దేశాల గొంతుకగా నిలవబోతోందని స్పష్టం చేశారు. తీవ్రంగా ప్రభావితమైన వారి మాట వినకుండా ఏ బృందమూ అంతర్జాతీయ నాయకత్వం చేపట్టటానికి తగదని కూడా ప్రధాని విస్పష్టంగా తేల్చి చెప్పారు.

ప్రపంచం వేరు వేరుగా విభజితమైన సమయంలో ఈ సమావేశం జరుగుతోందని, విదేశాంగ మంత్రుల చర్చల మీద ఈనాటి భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం ఉండి తీరుతుందని ప్రధాని గుర్తుచేశారు. "ఈ ఉద్రిక్తతల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో మన అభిప్రాయాలు, దృక్పథాలు మనకుంటాయి" అన్నారు. అదే సమయంలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను ముందుకు నడుపుతున్న దేశాలుగా మనకు ఇక్కడ లేనివారి పట్ల కూడా బాధ్యత ఉందని గుర్తు చేశారు. "ఎదుగుదల, అభివృద్ధి, ఆర్థికంగా కోలుకోవటం, విపత్తులనుంచి కోలుకోవటం, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ నేరాలు, అవినీతి, తీవ్రవాదం, ఆహార, ఇంధన భద్రతలు లాంటి కీలక సమస్యలు, సవాళ్ళ మీద జి-20 తీసుకునే నిర్ణయాలకోసం ప్రపంచం ఎదురుచూస్తోంది" అని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ అంశాలన్నిటిలోనూ ఏకాభిప్రాయం సాధించి స్పష్టమైన ఫలితాలు సాధించే సామర్థ్యం జి-20 కి ఉందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. .మనం ఉమ్మడిగా పరిష్కరించగల సమస్యలకు సాధించలేని అంశాలు అడ్డు పడకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా హితవు చెప్పారు. గాంధీ, బుద్ధుడు జన్మించిన నేలమీద మీరు సమావేశమవుతున్నందున భారత నాగరకత అందించిన విలువలనుంచి పొందిన స్ఫూర్తిని అందరూ అందుకోవాలని, విభజించే శక్తులమీద కాకుండా కలిపి ఉంచే వాటి మీద దృష్టిపెట్టాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

వేలాది మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమైన ప్రకృతి వైపరీత్యాలను, ఘోరమైన కోవిడ్ సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ, వీటివలన అంతర్జాతీయ సరఫరా గొలుసుకట్టు (మిగతా 2లో)

## అంతర్జాతీయ ప్రమాణాలతో బీచ్ సుందరీకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ ప్రమాణాలతో విశాఖ బీచ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా & పట్టణాభివృద్ధి శాఖా మాత్యులు ఆదిమూలపు సురేష్ పేర్కొనారు. గురువారం ఆయన జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు తో కలసి ర్యాడిసన్ హెూటల్ నుండి ఎంజిఎం పార్కు వరకు నగర సుందరీకరణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విశాఖ నగరాన్ని ప్రపంచంలోనే నెం.-1 నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు. విశాఖ నగరంలో జరుగు సుందరీకరణ పనులు సంతృప్తినిచ్చాయని, పనులు త్వరితగతిన జి-20 సదస్సు జరిగే సమయానికి పూర్తి చేయాలని ఆదికారులకు సూచించారు. విశాఖ నగరంలో ప్రస్తుతం ఆర్ కె బీచ్, ఋషికొండ, భీమిలి బీచ్‌లు ఉన్నాయని వీటికి తోడు మరో 5 బీచ్ లు అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నగరంలో ప్రతీ బీచ్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని, సీత కొండ వ్యూ పాయింట్ నుంచి సముద్రం లోపలి కొంత మేరకు గ్లాస్ మార్గం ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరుపుతున్నామన్నారు. ప్రజలకు ఆనందం, ఆహ్లాదం కల్పించడంతో పాటు పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. నగరాభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం వాల్ పెయింట్స్, విద్యుత్ దీపాలంకరణ, పారిశుధ్యం, పచ్చదనం పెంపొందించడం, నగర సుందరీకరణ పనులు ఎంతో నిబద్ధతో జరుగుతున్నాయని, వీటిని త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.

విశాఖపట్టణం మహానగరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ మరియు జి-20 సమ్మిట్ కు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా సుమారుగా రూ.100 కోట్లతో ప్రధాన రహదారులను అవసరమైన మేర విశాలించి అన్ని పార్కుల నందు సుందరీకరణ కార్యక్రమం చేపట్టడం, అలాగే డెకరేటివ్ లైటింగ్, గ్రీన్ బెల్టును అభివృద్ధి చేయడం జరిగింది. అన్ని ప్రధాన కూడళి నందు సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. 29 కి.మీ. మేర ఫుట్ పాత్ లను అభివృద్ధి చేయడం జరిగింది. 80 కి.మీ. మేర సెంట్రల్ మీడియన్ పెయింటింగును చేపట్టడం జరిగింది. ప్రధాన బీచ్ రోడ్ల నందు అదనపు విద్యుత్ దీపాలను అలంకరించడం జరిగింది. 26 కి.మీ. మేర డెకరేటివ్ లైటింగును ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి కాక అన్ని ప్రధాన కూడళ్ళ నందు ఎల్.ఇ.డి. స్క్రీనులను మరియు అవసరమైన చోట్ల గ్రీన్ బెల్టులను కాపాడుటకు రెయిలింగులను ఏర్పాటు చేయడం జరిగింది. క్రొత్తగా జోడుగుళ్ళపాలెం, సీత కొండ, సాగర్ నగర్ ప్రదేశములలో క్రొత్త బీచ్ లను ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడమైనది. ఇవికాక, రూ.17 కోట్లతో నగర సుందరీకరణ, ఐలాండుల సుందరీకరణ, ప్రధాన కూడళ్ళ సుందరీకరణ మరియు నిర్వహణకు సుమారుగా 30కి.మీ. వైశాల్యంలో చేపట్టడం జరిగింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పై రెండు సదస్సులకు సంబంధించి వచ్చే అతిథులకు ఎటువంటి (మిగతా 2లో)

## సులభతర విధానాల ఫలితంగానే రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం అనుసరిస్తున్న సులభతర విధానాల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనూహ్యమైన పారిశ్రామిక పురోగతి సాధ్యమైందని రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్నాథ్, బుగ్గన రాజేంద్రనాథ్, తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు దేశ విదేశాల నుంచి అధిక సంఖ్యలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. సాంకేతిక ప్రక్రియలు పూర్తయిన వెంటనే నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. విశాఖపట్టణంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం, శనివారం జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ - 2023 నేపథ్యంలో వారు గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ సుహృద్భావ వాతావరణంలో భారీ పెట్టుబడులను ఆకర్షించే విధంగా సదస్సు జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9.10 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు. సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై, ఇప్పటి వరకు అమలు చేసిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ప్రారంభోపాన్యాసం చేస్తారని చెప్పారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా (మిగతా 2లో)

## డాక్టర్ స్వరాజ్యలక్ష్మి సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ యు. స్వరాజ్యలక్ష్మి రాష్ట్ర అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ కార్యదర్శిగా నియమితులయ్యారు. రాష్ట్ర ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం డైరెక్టర్ (ఎఫ్ ఏ సి) గా, అడిషనల్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు నిర్వహించి స్వరాజ్యలక్ష్మి ఇటీవలే పదవీ విరమణ చేశారు. ఆమె చేసిన సేవలకు గాను ప్రభుత్వం రాష్ట్ర అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ కార్యదర్శిగా నియమించింది. ఈ మేరకు స్వరాజ్యలక్ష్మిని కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. తిరుమల కృష్ణ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఏడాది పాటు పదవి కాలంలో స్వరాజ్యలక్ష్మి ఉంటారని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన సేవలను గుర్తించడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. తనను అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ కార్యదర్శిగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా చిత్తశుద్ధితో పనిచేస్తానని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి తెలిపారు. పదవి విరమణ చేసిన అనంతరం మరో మారు ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**సమర్థవంతమైన అధికారిణిగా మన్ననలు:** డాక్టర్ యు. స్వరాజ్యలక్ష్మి వైద్య ఆరోగ్య శాఖలో వైద్యురాలిగా తన కెరియర్ ప్రారంభించారు. అంచలంచెలుగా ఆమె ఎన్నో పదవులను చేపట్టారు. పలు జిల్లాల్లో డిఎం అండ్ హెచ్ ఓ గానూ, ఎయిడ్స్, కుష్టు నియంత్రణ శాఖలోనూ, ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖలో అడిషనల్ డైరెక్టర్ గా, డైరెక్టర్ (ఎఫ్. ఏ. సి.) గానూ పనిచేశారు. ఆమె ఏ పదవి చేపట్టిన చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ అందరిని మన్ననలను పొందేవారు. డాక్టర్ స్వరాజ్యలక్ష్మి (మిగతా 2లో)



(మొదటి పేజీ తరువాయిలు)

## ఉమ్మడి లక్ష్యం కోసం సంఘటితమవుదాం: జి-20 దేశాలకు ప్రధాని పిలుపు

విచ్ఛిన్నమైందని అన్నారు. సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థలు సైతం అకస్మాత్తుగా రుణాల సుడిగుండంలో చిక్కుకొని ఆర్థిక సంక్షోభంలో పడటాన్ని ప్రధాని గుర్తు చేశారు. అందుకే మన సమాజాలు, మన ఆర్థిక వ్యవస్థలు, మన ఆరోగ్య వ్యవస్థలు, మన మౌలిక సదుపాయాలు మళ్ళీ వేగంగా కోలుకోవాలని ఈ అనుభవాలు మనకు స్పష్టంగా సూచిస్తున్నాయన్నారు. ఒకవైపు ఎదుగుదలకూ, సామర్థ్యానికీ మధ్యన సరైన సమతుల్యత సాధిస్తూ ఇంకోవైపు కోలుకోవటం మీద దృష్టిసారిస్తూ జి-20 ఒక కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ప్రధాని సూచించారు. కలసికట్టుగా పనిచేయటం ద్వారా మనం ఈ సమతుల్యత సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని తన ప్రసంగం ముగిస్తూ, ఉమ్మడి విజ్ఞత, సామర్థ్యం మీద తనకు పూర్తి విశ్వాసముందని, నేటి సమావేశం ప్రతిష్ఠాత్మకం, సమ్మిళితం, కార్యాచరణతో కూడినది, విభేదాలకు అతీతమైనదని నమ్ముతున్నట్టు ప్రకటించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో బీచ్ సుందరీకరణ

అసౌకర్యం కలుగకుండా నగర, రాష్ట్ర మరియు దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా అన్ని రకాల చర్యలను పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ తరపున చేపట్టామని మంత్రి డా. ఆదిమూలపు సురేష్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళికాధికారి బి. సురేష్ కుమార్, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, జోనల్ కమిషనర్లు, డిసిపిలు, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఎఎంఓహెచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## సులభతర విధానాల ఫలితంగానే రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతి

పలు కంపెనీల మధ్య ఎంవోయూలు కుదరనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానాలకు, సంస్కరణలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక బ్రాండ్గా నిలిచారని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో సాధించిన పారిశ్రామిక పురోగతికి కర్త, కర్మ, క్రియ ముఖ్యమంత్రేనని కితాబిచ్చారు. సదస్సు సందర్భంగా దేశ విదేశాల నుంచి విచ్చేసే పెట్టుబడిదారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహిస్తారని వెల్లడించారు. 14 రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇక్కడకు విచ్చేస్తున్న ఔత్సాహికులకు అన్ని రకాల సౌలభ్యాలు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఒప్పందాల్లో 89 శాతం ఫలించాయని వెల్లడించారు. అన్ని ప్రాంతాల నుంచి వచ్చే అతిథులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల సంప్రదాయ వంటకాలను చేయిస్తున్నామని వివరించారు.

తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిలుపు మేరకు అన్ని రంగాల నుంచి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని వివరించారు. దేశంలోనే మన రాష్ట్రం ఆశాజనక రీతిలో పారిశ్రామిక పురోగతి సాధించిందని గుర్తు చేశారు. యువతకు మెరుగైన ఉపాధి కల్పించటమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు సుబ్బారెడ్డి వివరించారు.

అడ్వాంటేజ్ జోన్ పేరుతో ప్రత్యేక విధానాలు అమలు చేస్తూ ముందుకెళ్తున్నామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. పెట్టుబడిదారుల సౌలభ్యం కోసం ఎస్.జి.ఎస్.టి.లో రాయితీ అందిస్తామని వివరించారు. రాయితీ అందజేసే విషయంలో అన్ని రకాల నిబంధనలను, విధానాలను పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. అర్హత ఉన్న కంపెనీలకు స్టేట్ జీఎస్టీలో రాయితీ అందించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

సమావేశంలో పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, నగర మేయర్ హరి వెంటక కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ స్వరాజ్యలక్ష్మి సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు

అంకితభావంతో తన బాధ్యతలు నిర్వర్తిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచేవారు. తన క్రింద స్థాయి సిబ్బందితో మమేకమవుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి ప్రేమాభిమానాలను సైతం పొందగలిగారు. అందుకే ఆమె పనిచేసిన ప్రాంతం నుండి మరో ప్రాంతానికి బదిలీ అయితే అక్కడ సిబ్బంది తమ సొంత మనిషి తమకు దూరమవుతున్నట్లుగా భావించేవారు. దీన్నిబట్టి ఆమె తన తోటి అధికారులు, కింద సిబ్బందితో ఎలా మెలిగే వారు అవగతమవుతుంది. స్వరాజ్యలక్ష్మి చేసిన సేవలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు గుర్తించి పదవీ విరమణ చేసిన అనంతరం కూడా మరో కీలక బాధ్యతను అప్పగించడమే ఇందుకు నిదర్శనం. పదవీ విరమణ చేసి తమకు దూరమైన డాక్టర్ యు. స్వరాజ్యలక్ష్మి తిరిగి అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ కార్యదర్శిగా రావడం పట్ల గతంలో ఆమెతో పని చేసిన అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకంబిక అమ్మవారినీ గురువారం శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన స్వామీజీని వైసిపిపార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్, వైసిపి నేత దాడి జైవీర్, ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ , దేవాదాయ శాఖ జిల్లా అధికారి బుద్ద మహాలక్ష్మి నగేష్ ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ నూకాంబిక అమ్మవారికి

# అమరావతి కేసు పెద్దది.. సత్వర విచారణ సాధ్యం కాదు : సుప్రీం



రాజధాని అమరావతి కేసుల అంశంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోరు షాకిచ్చింది. అమరావతి రాజధాని కేసుల విచారణ త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు మరోసారి చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. గతంలో చెప్పినట్టుగా మార్చి 28నే విచారణ చేపడతామని స్పష్టం చేసింది.

అయితే మార్చి 28 ఒక్కటే సరిపోదని.. మార్చి 29 30 తేదీల్లో కూడా విచారించాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 29 30 తేదీలు బుధ గురువారాలని.. కాబట్టి నోటీసులు ఇచ్చిన కేసులను ఈ తేదీల్లో విచారించబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలు కూడా ఉన్నాయని సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది. కాబట్టి మార్చి 29 30తేదీల్లో ఆ రెండు రోజుల్లో విచారణ తన చేతుల్లో లేదని ధర్మాసనం తేల్చిచెప్పిందవి. ఈ రెండు రోజుల్లో విచారణ విషయంలో సీజేఐ మాత్రమే నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ కేఎం జోసెఫ్ తెలిపారు.

అమరావతి రాజధాని కేసు చాలా పెద్దదని.. అన్ని అంశాలూ పరిశీలించి తీర్పు ఇవ్వాల్సి ఉంటుందని న్యాయమూర్తి జస్టిస్ కేఎం జోసెఫ్ తెలిపారు. అలా చేస్తేనే సార్థకత ఉంటుందన్నారు. దీనిలో రాజ్యాంగ సంబంధిత అంశాలు చాలా ఇమిడి ఉన్నాయన్నారు. అంతకుమించి ఈ కేసుకు సంబంధించి తానేమీవ్యాఖ్యానించలేనని చెప్పారు. ఈ నేపథ్యంలో తాము తమ విజ్ఞప్తిని సీజేఐ ముందు ప్రత్యేకంగా ప్రస్తావించేందుకు అనుమతివ్వాలని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరగా అందుకు కూడా ధర్మాసనం నిరాకరించింది.

కాగా అమరావతి కేసులను విచారణ జాబితాలో త్వరగా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి గత సోమవారమే జస్టిస్ కేఎం జోసెఫ్ జస్టిస్ బి.వి.నాగరత్నతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట ప్రస్తావించిన సంగతి తెలిసిందే. వీటిపై స్పందించిన ధర్మాసనం మార్చి 28న విచారణ చేపడతామని వెల్లడించింది. అయితే 3 రోజులు తిరగక ముందే మరోసారి కేసులు త్వరగా విచారించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టు తలుపు తట్టారు.

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీలో మూడు రాజధానులను తెచ్చిన సంగతి తెలిసిందే. శాసన రాజధానిగా అమరావతి కార్య నిర్వాహక రాజధానికిగా విశాఖ న్యాయ రాజధానిగా కర్నూలును ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించి జీవోలను కూడా విడుదల చేశారు. అయితే వీటిని ఏపీ హైకోర్టు కొట్టేసింది. రాజధానిని మార్చే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి లేదని తేల్చిచెప్పింది. దీంతో జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# సీతంరాజు కోసం మేయర్ ప్రచారం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానవతావాది, వ్యాపారవేత ఎంతోమంది కి ఉపాధి కల్పిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను మొదట ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రులకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె విశాఖ ఉత్తరం నియోజకవర్గం పరిధిలోని, కంచరపాలెం నందు గౌరీ డిగ్రీ & పీజీ కాలేజీల లోని పట్టభద్రులను కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను గెలిపించాలని డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, వార్డ్ కార్పొరేటర్ చల్లా రజినితో కలిసి అభ్యర్థించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి బలమైన నాయకత్వం తో పాటు ప్రజాసేవకే అంకితం అయ్యే అభ్యర్థులను నిలిపిన ఎంపిక చేసి శాసన మండల అభ్యర్థులుగా నిలబెట్టిన సీతం రాజు సుధాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉత్తరాంధ్రను ఏ విధంగా అభివృద్ధి పరిచారో అదే బాటలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే పయనిస్తూ ఉత్తరాంధ్రను అభివృద్ధి పరచడంలో ముందున్నారన్నారు. సంక్షేమము, అభివృద్ధి రెండు కళ్ళతో భావిస్తూ గాంధీజి కలలు కన్నా స్వరాజ్యాన్ని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో అన్ని వర్గాల వారికి సమానంగా సంక్షేమ పథకాల అందిస్తూ ప్రజలు మనలను చూడకున్న వ్యక్తిని, ప్రతి సంక్షేమ పథకం పేదవాడికి ఇంటికి అందే విధంగా చేయడం తో పాటు వెనకబడిన వర్గాలకు సుమచిత స్థానం కల్పించి ఆ వర్గాన్ని మనసు దోచుకున్నారని తెలిపారు. అటువంటి వ్యక్తి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవల సిన అవసరం మనపై ఉందని అందుకు 13వ తేదీన జరిగే ఎన్నికలలో వైయస్సార్సీపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖ నగరానికి చెందిన మోకా విజయ్ కుమార్ భారతీయ రైల్వేలో టెక్నీషియన్ గా సేవలందిస్తున్నారు. స్వతహాగా చిత్రకారుడైన విజయకుమార్ విభిన్న కళారూపాలను తీర్చిదిద్దడంలో అందవేసిన చేయి. గ్లోబల్ ఇన్వెస్టర్ సమిట్, జి20 సదస్సు నేపద్యంలో ఆయన కొన్ని చిత్రాలను ఆసక్తితో తయారు చేశారు. ఈ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో జొన్నలు, గంట్లు, అరికలు, రాగులు, నల్ల నువ్వులు వంటివి ఉపయోగించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు బిర్లా, అంబానీ, అదాని, ఆనంద్ మహేంద్ర తదితరుల చిత్రాలను తయారు చేశారు.

వీటిని గురువారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జి హరి వెంకట కుమారిలకు తాను చిరుధాన్యాలతో తీర్చిదిద్దిన ఛాయాచిత్రాలను చూపించారు. విశాఖ లో సదస్సుకు హాజరవుతున్న ప్రముఖులకు వీటిని బహుకరించాలని మంత్రి గుడివాడ అమర్నాథ్ ను కోరారు. వీటిని పరిశలించిన మంత్రి అమర్నాథ్ చిత్రకారుడు విజయ్ కుమార్ ను అభినందించారు. ఎంతో శ్రమ తీసుకుని దేశం గర్వించే పారిశ్రామికవేత్తలైన వారి చిత్రాలను చిరుధాన్యాలతో రూపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వీటిని శుక్రవారం జరిగే సమ్మిట్ కి హాజరయ్యే పారిశ్రామికవేత్తలకు బహుకరిస్తామని చెప్పారు. స్థానికంగా ప్రతిభ కలిగిన వారిని ప్రోత్సహించడానికి తాము సిద్ధంగా ఉంటామని చెప్పారు. తన ప్రతిభను గుర్తించి, ప్రోత్సహిస్తున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు చిత్రకారుడు విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక్కో చిత్రాన్ని తయారు చేయడానికి తనకు 15 రోజుల వరకు సమయం పట్టిందని, ఐదు రకాల చిరుధాన్యాలను ఉపయోగించామని మంత్రులకు వివరించారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారం వైకాపాతోనే సాధ్యం

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావాలంటే వైకాపా బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ జల్లి హలియా రాణి దంపతులు అన్నారు. అంతర్ల గ్రామంలో గురువారం ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలసిన వారు వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి వైకాపా అభ్యర్థికి మద్దతు తెలపాలని, ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలో తమ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును సీతంరాజు సుధాకర్ కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని, ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలకు



అతీతంగా సంక్షేమాన్ని అందించడమే గాక రాష్ట్రాన్ని అభివృద్ధి పదాన తీసుకు వెళ్తున్న నాయకుడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు ఆయన బలపరిచిన సీతంరాజు సుధాకర్ విజయమే లక్ష్యంగా పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్ట భద్రులు పాల్గొన్నారు.

# శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న విజయేంద్ర సరస్వతి స్వామి

స్వామీవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ బేడ మండపంలోసుమారు 300 కేజీలతో తయారు చేయించిన నూతన పంచలోహ శ్రీ నూకంబిక విగ్రహాన్ని స్వామీ ఆవిష్కరించి నూతన ఉత్సవ విగ్రహానికి పసుపు కుంకుమలు పూలతో తొలి పూజ ఘనంగా నిర్వహించారు. విగ్రహం తయారు చేసిన శిల్పి కామదేను ప్రసాద్ ను ఈ సందర్భంగా సత్కరించారు.ఆలయ మండపంల భక్తులను స్వామీజీ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని రాతి కట్టడంతో పునర్ నిర్మిస్తున్న సందర్భంగా రావడం ఆనందంగా ఉందన్నారు. అలాగే కంచి కామాక్షి అమ్మవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యం అని అన్నారు. అమ్మవారు



ఆయుధాలతో దర్శనమివ్వడం ప్రజలను కాపాడడం కోసమేనని ఆమె ఎంతో కారుణ్యమూర్తి అని అన్నారు. దాఖలో డాకేశ్వరి, పాకిస్తాన్లో సింగల్ అమ్మవార్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త దాడి జగన్ ప్రభాకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 03 -03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. ఏకాదశి ఉ. 09.49
నక్షత్రం : పునర్వసు సా. 04.25
వర్జ్యం : రా. 01.14 ల 02.58 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

## పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ మీద మరో యాభై రూపాయిలు భారం వేశారని, తీవ్ర పెను భారమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే సుబ్బారావమ్మ అన్నారు. గురువారం పార్వతీపురం స్థానిక బెలగం సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంస్థ కాలంలో వాణిజ్య వంట గ్యాస్ మీద 350 భారం వేశారని, మొత్తంగా గ్యాస్ కొనుకోవాలంటే దాదాపు 1300 రూలకు చేరే పరిస్థితి ఏర్పడింది. ఈ పాటికే నిత్యావర ధరలు పెరిగి సామాన్యులు కొనుకోలేని పరిస్థికి నెటబడరని విమర్శించారు. కానీ ఇపుడు మల్లి విపరీతముగా ధరలు ప్రజల పట్ల చాలా దుర్మార్గంగా వ్యవహరించడం అని వాపోయారు. ఈ విధానాలను తీవ్రంగా కందిస్తున్నామని తెలిపారు. ఎప్పటికే సంక్షేమని కుదిస్తున్నారని, కుదించేస్తున్న పరిస్థి అలాగే ప్రజలకి ఉపయోగపడుతున్న సంక్షేమని మొత్తాని కుదించడానికి చాలా బాధాకరమని అన్నారు. ఒక్క వైపు నిరుద్యోగం పెరుగుతుంటే, మరణాలు వాటిపై ఎటువంటి శ్రద్ధ చూపించకపోవడం దుర్మార్గమని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్వతీపురం మండలం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జిల్లా పార్టీ సభ్యులు గొర్లి వెంకటరమణ, ఎన్. వై. %దీ%నాయుడు, గవర వెంకటరమణ, రెడ్డి ఈశ్వరరావు, వి.ఇందిరా, కొల్లి సాంబమూర్తి, రెడ్డి లక్ష్మి నాయుడు, బి సూరిబాబు, రమణారావు, వై మన్మధరావు, రెడ్డి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు గెలుపు కోసం అలజంగి ప్రచారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ స్థాయి 9 పోలింగ్ స్టేషన్ల పిఓసిలు, నాయకులుతో కలిసి సమీక్ష సమావేశంలో దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గురువారం నాడు పార్వతీపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయిలో గల 9 పోలింగ్ స్టేషన్ల పరిధిలో గల పిఓసిలు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులుతో కలిసి నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి పాల్గొన్నా కార్యక్రమంలో పాల్గొన్న 90 మంది పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే 13వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సి ఎన్నికలో మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ ఎంపిక చేసిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించు కునేందుకు అందరూ కలిసి మీ మీ పరిధిలో గల ఓటర్లను కలిసి అందరిచే మన అభ్యర్థికి ఓటు వేసేలా అభ్యర్థించింది భారీ గెలుపునకు కృషి చేయాలని ప్రతీ ఒక్కరికీ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులకు పాల్గొన్న పరిశీలకులు శోభ హైమావతి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రతిపాదించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కి అత్యధిక మెజారిటీతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో విజయాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కూడా తమ పరిధిలో గల ఓటర్లను గుర్తించి వారందరిని నేరుగా కలుసుకొని మన అభ్యర్థికి వారి మద్దతు అందవ్వాలని కోరుతూ వచ్చే 13వ తేదీన జరగనున్న ఎన్నికలో వారందరిచే మన అభ్యర్థికి ఓటు వేయించేందుకు కృషి చేయాలని వారికి దిశా నిర్దేశనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు మరియు పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, నాయకులు కన్వీనర్లు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వి-శాఖ సమాచారమ్

శుక్రవారం 03-03-2023


## చివరకు మిగిలేది

మీ నాన్న గారి జీవితం కంటే మీ జీవితం మెరుగ్గా ఉంటే మీరు అదృష్టవంతులే. కొంతమంది కోట్లు సంపాదిస్తారు. వారిలో కొందరు పూర్తిగా దివాళా తీస్తారు. మరి అలా దివాళా తీసిన వారు మీకు కనిపించరా?

మైక్రోసాఫ్ట్ అధినేత సత్యా నాదెళ్ళ వేల కోట్లు సంపాదించారు. కానీ వారికి పూర్తి అంగవైకల్యం ఉండి వీల్ ఛైర్ కు మాత్రమే పరిమితమైన కొడుకు ఉండేవాడు. అతను దాదాపు 25 సంవత్సరాలపాటు అలాగే జీవించి ఇటీవలే మరణించాడు. మరి వారికి వచ్చి న ఈ దురదృష్టం ఎందరికి తెలుసు?

అలాగే మాగుంట సుబ్బరామిరెడ్డి గారు వేల కోట్లు సంపాదించారు. వారికి మానసిక వికలాంగుడైన కొడుకు ఉండేవాడు. అతనికి అంగరంగ వైభవంగా పెళ్ళి చేశాడు. కానీ అది కూడా ఫలించలేదు.

మన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు కూడా వందల కోట్ల ధనము సంపాదించాడు. వారి మొదటి భార్య చనిపోతే ప్రేమ తో పట్టెడు అన్నం పెట్టే వాళ్ల లేరు. అలాగని రెండో పెళ్ళి చేసుకుంటే కుటుంబ కలహాలతో పదవీచ్యుతుడై మనస్తాపంతో చనిపోయాడు.

రేమాండ్స్ అధినేత విశ్వపతి సింఘానియా తన స్వశక్తితో రేమాండ్స్ కంపెనీ ని బాగా అభివృద్ధి చేశాడు, వేలకోట్ల ఆస్తులను తన పుత్రరత్నానికి బహుమతిగా ఇచ్చాడు. ఇంత చేస్తే ఆ పుత్రుడే వారిని తమ ఇంటి నుంచి బయటకు గెంటేశాడంటే ఎంత హృదయ విదారకంగా ఉంటుంది?

మనము ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదు. మనము ధర్మ మార్గంలో జీవిస్తూ ఉండటం ముఖ్యం. మన పిల్లలకు మరియు ఇతర కుటుంబ సభ్యులకు మంచి సంస్కారం అందించాలి. ఇలా ఉంటూ మన శక్తి మేరకు సంపాదిస్తూ వచ్చి న డబ్బును ఆస్తులను ఒక ధర్మకర్త వలె ఖర్చు పెట్టాలి. అప్పుడే ఆ డబ్బు సుఖమును తృప్తి ని ఇస్తుంది. ఇలా తృప్తి సుఖము ఉంటే అన్నీ ఉన్నట్లే. ఎంత సంపాదించాము అనేది ముఖ్యము కాదు.

ఇలా ఎంతో మంది ధనికులు చాలా బాధలు పడ్డారు. డబ్బు తనతో పాటు కొంత చెడును కూడా తీసుకుని వస్తుంది. డబ్బు ఉంటే అహంకారం వస్తుంది. ఆ అహంకారమే అన్ని అనర్థాలకు మూలకారణం అవుతుంది.

ఇలా ప్రతివారికీ ఏదో ఒక దురదృష్టం కూడా ఉంటుంది. కావున ఇతరుల ఆస్తులను గూర్చి అసూయ పడకూడదు.

ఎంత చెట్టుకు అంత గాలి ఉంటుంది. ఈ విషయం మరచిపోకూడదు.

మనకు ఉన్న దానితో సంతోషిస్తూ మన తెలివితేటలతో ఎక్కువ సంపాదించే కృషి చేయాలి.

మనకు మంచి ఆకలి వేస్తూ ఉండటం, ఆకలివేసినపుడు మంచి భోజనం, మంచి నిద్ర, ఒక ఇల్లు, సంఘంలో గౌరవప్రదమైన జీవితం జీవిస్తూ ఉంటే మనము చాలా ధనవంతులము, అదృష్ట వంతులము కూడా. దానికి తోడు ప్రశాంతమైన, ధర్మ మార్గంలో జీవనం. ఇవి ఉంటే అన్నీ ఉన్నట్లే.

ఎవరికీ ఎప్పుడూ సుఖాలు ఉండవు. సుఖపడిన వారు కష్టాలు పడతారు. కష్టపడిన వారు సుఖపడే అవకాశం కూడా ఉంటుంది. కష్టపడేవారు హాయిగా భోజనం చేసి హాయిగా నిద్రపోతారు. ఈ అవకాశం చాలా మంది ధనవంతులకు లేదు గదా.

ఏ కష్టాలు లేని వారి ఇంటి నుంచి గుప్పెడు బియ్యం తీసుకుని రాగలరా? ప్రయత్నించి చూడండి.

ఇలా అసూయ పడతారనే శేషప్ప కవిగారు సరళమైన తెలుగు పదాలతో ఇలా చెప్పారు.

"తల్లి గర్భము నుంచి ధనము తేడెవ్వడు వెళ్ళి పోయెడినాడు వెంటరాదు!

లక్షాధికారైన లవణమన్నమె గాని మెండు బంగారంబు మింగబోడు!"

ఏ వస్తువు అయినా తాత్కాలికంగా సుఖమును ఆనందమును ఇస్తుంది. సుదీర్ఘ కాలములో ఎన్ని ఎక్కువ వస్తువులు ఉంటే అంత ఎక్కువ అశాంతి ఉంటుంది. కావాలంటే మీరు కూడా సేకరించి చూడండి. ఎక్కువ డబ్బు సంపాదించినా కూడా అది కూడా అశాంతికి దారితీస్తుంది.

మన కోరికలే అన్ని దుఃఖాలకు మూలకారణం అని బుధ్ధుడు ఎప్పుడో చెప్పాడు. తక్కువ కోరిక లతో తృప్తిగా హాయిగా సమాజం లో గౌరవప్రదంగా జీవించడం చాలా అదృష్టం!

## కొత్త విధానంలోనే వసతి, లడ్డు టోకెన్లు: టీటీడీ ఈవో ధర్మారెడ్డి..!



**తిరుమల:** తిరుమలలో అక్రమార్కులకు చెక్ పెట్టేందుకు టీటీడీ కొత్త నిర్ణయాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా తీసుకుంటున్న చర్యలను ఈవో ధర్మారెడ్డి వివరించారు. వసతి..దర్శనం..లడ్డూ టోకెన్ల జారీ విషయంలో కొత్త పద్ధతి అమలు చేస్తున్నామని చెప్పారు. రేపటి నుంచి తిరుమలలో సాలకట్ల తెప్పోత్సవాలు జరగనున్నాయి. దీనికి సంబంధించి అధికారులు స్వామి పుష్కరిణిలో తెప్పల ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ ఉత్సవాలు జరిగే సమయంలో ఆర్జిత సేవలను రద్దు చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం భక్తుల రద్దీ తక్కువగా ఉండటంతో నిరీక్షణ లేకుండా నేరుగా శ్రీవారి దర్శనం అందుతోంది.

తిరమలలో తాజాగా అమలు చేస్తున్న నిర్ణయాలను టీటీడీ ఈవో ధర్మారెడ్డి వివరించారు. అందులో భాగంగా ఈ నెల 1వ తేదీ నుంచి అమలు చేస్తున్న "ఫేస్ రికగ్నిషన్" గురించి చెప్పుకొచ్చారు. భక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం అమల్లోకి తీసుకొచ్చామన్నారు. తిరుమల శ్రీవారి సర్వదర్శనం, లడ్డూ ప్రసాదం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో మరింత పారదర్శకత పెంచేందుకు వీలుగా తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. శ్రీవారిని దర్శించుకునే ప్రతి భక్తునికీ ముఖ గుర్తింపు చేసేలా అమలు చేస్తున్నామన్నారు. ఈ మేరకు రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్లే వారికి ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి లడ్డూలు జారీ చేస్తున్నారు.

దీనికి సంబంధించి ఈవో మరింత స్పష్టత ఇచ్చారు. "ఫేస్ రికగ్నిషన్" సత్ఫలితాలు ఇస్తోందని ధర్మారెడ్డి వెల్లడించారు. నూతన విధానం ద్వారా దళారీల బెడద తప్పిందన్నారు. సర్వదర్శనం భక్తులకు ఈ విధానం ద్వారానే ఉచిత లడ్డు టోకెన్లను జారీ చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ విధానంతో నిజమైన భక్తులే గదులు పొందుతున్నారని..భక్తులకు త్వరగతిన గదులు లభిస్తున్నాయని ఈవో వెల్లడించారు. గదులు రొటేషన్ చేసే విధానం కూడా ఆగిపోయిందని చెప్పారు.ప్రస్తుతం తిరుమలలో రద్దీ బాగా తగ్గింది. బుధవారం శ్రీవారిని 60,391 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ 3.67 కోట్ల ఆదాయం సమకూరింది. కంపార్ట్ మెంట్స్ లో భక్తుల నిరీక్షణ ఉండటం లేద. నేరుగా శ్రీవారి దర్శనం అందుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## 14 న విభిన్న ప్రతిభావంతులకు అగర్వాల్ మహాసభ వాకర్స్ పరికరాలు ఉచిత పంపిణీ



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** సమాజ సేవలో ముందుండే అగర్వాల్ మహాసభ తాజాగా విభిన్న ప్రతిభావంతులకు (దివ్యాంగులకు) ఆపన్న హస్తం అందివ్వడానికి ఈ నెల 14న మహారాణిపేట రాజస్థానీ సాంస్కృతిక మండల్ భవనంలో జరిగే కార్యక్రమంలో వీల్ చైర్స్, వాకర్స్, వాకింగ్ స్టిక్స్ పరికరాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సంఘ అధ్యక్షుడు బిజేందర్ కుమార్ గుప్తా తెలియజేశారు. గురువారం ఉదయం రాజస్థానీ సాంస్కృతిక మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యులు సర్టిఫికేషన్ చేసిన అర్హత గల లబ్ధిదారులకు 30 వీల్ చైర్స్, వంద వాకర్స్, 200 వాకింగ్ స్టిక్స్ ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సుమారు అయిదున్నర లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.లబ్ధిదారులు ఈ నెల 10వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. లబ్ధిదారులు సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంజయ్ అగర్వాల్ 92466 20123 నెంబరు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతోపాటు లబ్ధిదారుని ఫోటో, ఆధార్ లేదా రేషన్ కార్డు జత చేయాలని తెలియజేశారు. వీల్ చైర్ బబ్దిదారులు దరఖాస్తు సహా జనవరి 2023 తరువాత ప్రభుత్వ వైద్యులు జారీ చేసిన సర్టిఫికేట్ విధిగా జత చేయాలన్నారు. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన పరికరాలు ఉచిత పంపిణీ ఉంటుదన్నారు. ఈనెల 10 తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఈ సేవా కార్యక్రమం తుది నిర్ణయం కమిటిదేనని గుప్తా స్పష్టం చేశారు.గడచిన రెండు దశాబ్దాలుగా అగర్వాల్ మహాసభ విశాఖ నగరంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని బిజేందర్ చెప్పారు. నగరంలో రామకృష్ణ బీచ్, వైఎంసీఏ, కైలాసగిరి, జూ పార్కు, పూర్ణామార్కెట్ వద్ద తాగు నీటిని ఏర్పాటు చేసి 2007 నుండి విజయవంతంగా మెరుగైన సేవలను మహా సభ అందిస్తోందని వివరించారు. నిరంతర పర్యవేక్షణ కారణంగా ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. నక్కవానిపాలెం, మద్దిలపాలెంలో గల మున్సిపల్ పాఠశాలల్లో తమ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు.


ప్రేమ సమాజంలో గోశాల సెడ్ కూడా నిర్మించినట్లు చెప్పారు. ఇటీవల ప్రేమ సమాజం యువతి వివాహానికి అగర్వాల్ మహాసభ ఆర్థికంగా చేయూతనిచ్చిందని గుప్తా తెలియజేసారు. మిగతా వివరాలకు అగర్వాల్ మహాసభ విశాఖపట్నం వెబ్: www.agarwalmahasabha in ఇ-మెయిల్ agarwalmahasabhavsp@gmail.com 49-22-5, లలిత నగర్, శంకరమఠం రోడ్ విశాఖపట్నం -16 చిరునామాకు సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యదర్శి నాగ బోయిన నాగేశ్వరరావు, అగ్రవాల్ మహాసభ విశాఖ విభాగం వైస్ ప్రెసిడెంట్ కనోడియా సంజయ్, కార్యదర్శి దేవకీనందన్ ఖేమ్కా, జాయింట్ సెక్రెటరీ రవి సింఘాల్, కోశాధికారి విష్ణు పచేరియా, కార్యనిర్వాహక సభ్యులు అమన్ గార్గ్,అశోక్ కుమార్ అగర్వాల్ అకిషన్‌లాల్ అగర్వాల్ ,మనోజ్ బన్సల్ రాజేష్ భారతి ,రిషికేష్ మిట్టల్, సంజయ్ అగర్వాల్,సంజయ్ మిట్టల్ సంజయ్ తిక్మణి,సుశీల్ అగర్వాల్ పాల్గొన్నారు.

## సీతం రాజు కోసం జమ్మాన ప్రచారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకులు జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ తో కలిసి బూత్ స్థాయి ఇంఛార్జిస్ పి ఓ సి లతో నిర్వహించే సమావేశం నకు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది .ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న శాసన మండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యములో అమలు చేయబడిన అనేక సంక్షేమ పథకాలు సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి తోడ్పాటును ప్రచార కార్యక్రమాలలో సవివరముగా విద్యావంతులు గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది, మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వోట్ 1 గా సీతంరాజు సుధాకర్ గారి పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సమిష్టి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ విజయలక్ష్మి ,ఇచ్ఛాపురం మునిసిపల్ ఛైర్పర్సన్ రాజ్యలక్ష్మి , నియోజక వర్గ వై.ఎస్.ఆర్.పార్టీ బూత్ స్థాయి ఇంచార్జీస్, కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొనడం జరిగింది.

## విమానాశ్రయంలో సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు బూడి , గుడివాడ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ సమావేశాలకు విచ్చేసిన సీఎం జగన్ కు ఘన స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు.రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితరులు ఉన్నారు.

## నాటు తుపాకీతో భార్యను హత్య చేసిన భర్త ?

**జీకేవీధి, (విశాఖ సమాచారమ్):** గూడెం కొత్తవీధి మండలంలో దారుణం చోటు చేసుకుంది మండలం లోని మొండిగెడ్డ పంచాయతీ కేంద్రంలో ఉన్న గాలిమాను వీధిలో గబులంగి రామచంద్రరావు అనే వ్యక్తి, తన భార్య విజయను నాటు తుపాకీతో కాల్చి హత్య చేశాడు. ఈమేరకు స్థానికులు ఈ విషయాన్ని పోలీసు అధికారులకు సమాచారం అందించారు. అయితే ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దేశంలో తేయాకు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు సమస్యల పరిష్కారానికి ప్రణాళిక

**విజయవాడ, (పీఐబీ):** దేశంలో తేయాకు దిగుబడి పెంచడానికి , భారతీయ టీ కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా చూసేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తేయాకు రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోంది.

ప్రపంచంలో తేయాకు ఉత్పత్తిలో భారతదేశం 2వ స్థానంలో ఉంది. బ్లాక్ టీ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచ స్థానంలో అగ్ర స్థానంలో ఉంది.1350 ఎం కేజీ ల తేయాకు ఉత్పత్తి అవుతోంది. దేశంలో అవసరాలు, ఎగుమతులకు సరిపోయే తేయాకు ఉత్పత్తి చేస్తున్న భారతదేశం తేయాకు రంగంలో స్వయం సమృద్ధి సాధించింది.

బ్లాక్ టీ వినియోగంలో భారతదేశం ప్రపంచంలో 2వ స్థానంలో ఉంది. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న బ్లాక్ టీలో 18% బ్లాక్ టీ భారతదేశంలో వినియోగిస్తున్నారు. టీ ఎగుమతుల్లో భారతదేశం ప్రపంచంలో 4వ స్థానంలో ఉంది. భారతదేశం నుంచి వివిధ రకాల టీ విదేశాలకు ఎగుమతి అవుతోంది. అనేక దేశాల ప్రజలు భారతీయ టీ రుచిని ఆస్వాదిస్తున్నారు.

భారతీయ తేయాకు పరిశ్రమలో దాదాపు 1.16 మిలియన్ల మంది కార్మికులు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. దాదాపు సమాన సంఖ్యలో ప్రజలు పరోక్షంగా తేయాకు రంగం ద్వారా ఉపాధి పొందుతున్నారు. .

దేశంలో ఉత్పత్తి అవుతున్న తేయాకులో దాదాపు 52% తేయాకును చిన్న తేయాకు సాగు దారులు ఉత్పత్తి చేస్తున్నారు. తేయాకు ఉత్పత్తి రంగంలో దాదాపు 2.30 లక్షల మంది చిన్న తేయాకు సాగుదారులు ఉన్నారు.

చిన్న తేయాకు సాగుదారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం క్రింది చర్యలు అమలు చేస్తోంది.

కేంద్ర ప్రభుత్వం టీ బోర్డు ద్వారా 352 స్వయం సహాయక బృందాలు, 440 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , 17 రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసింది.

నాణ్యత గల తేయాకు సేకరణ, సామర్థ్య పెంపుదల, పంటల సంరక్షణ కోసం ఎస్ టీ జీ ల సహకారం తో సదస్సులు సమావేశాలు జరిగాయి.

ఆకులు కత్తిరించడానికి, పంట వేయడానికి అవసరమైన యంత్రాలు సమకూర్చుకోవడానికి సహాయం.

వ్యవస్థాపకులు, నిరుద్యోగ యువతకు మినీ టీ ఫ్యాక్టరీలు స్థాపించడానికి సహకారం

తయారీదారులు, పెంపకందారుల మధ్య జరిగే పచ్చి ఆకుల లావాదేవీలకు తగిన ధర నిర్ణయించడం కోసం ధరల భాగస్వామ్య విధానంలో టీ బోర్డు టెండర్‌ను విడుదల చేసింది. శాస్త్రీయ పద్ధతిలో అమలు జరిగే ఈ ప్రక్రియ వల్ల పెద్ద సంఖ్యలో ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. చిన్న తేయాకు పెంపకందారులు వాస్తవిక ధరల సమాచారం, ఇతర సమాచారం తెలుసుకునేలా చూడడానికి "చాయ్ సహయోగ్" పేరుతో ఒక మొబైల్ యాప్ అందుబాటులోకి రానున్నది. ప్రస్తుతం యాప్ అభివృద్ధి దశలో ఉంది. పథకాన్ని రూపొందించింది.

2022-23 సంవత్సరంలో 2023 జనవరి వరకు ఈ పథకం కింద 3.25 కోట్ల రూపాయలను 2845 మంది లబ్ధిదారులకు అందించారు.

అంతర్జాతీయ మార్కెట్లో గట్టి పోటీ పోటీ ఎదుర్కొంటున్న భారత టీ ఎగుమతులు తనకంటూ ఒక సముచిత స్థానాన్ని సాధించాయి.2022-23 లో వివిధ భౌగోళిక-రాజకీయ, భౌగోళిక-ఆర్థిక, రవాణా రూపంలో సవాళ్లు ఎదురైనప్పటికీ %వి%883 మిలియన్ల విలువ చేసే భారత టీ ఎగుమతులు జరిగాయి. 95% మించి లక్ష్యాల మేరకు ఎగుమతులు జరిగే అవకాశం ఉందని అంచనా.ఎగుమతి చేయాల్సిన సరకు సరఫరాలో జరుగుతున్న జాప్యం, కంటైనర్ల లభ్యత మొదలైన సమస్యలు పరిష్కారం అయ్యాయి.

టీ పరిశ్రమకు సహాయం చేయడానికి ఈ క్రింది చర్యలు అమలు జరిగాయి:

విదేశాల్లో ఉన్న భారత రాయబార కేంద్రాల సహకారంతో మార్కెట్ సమాచారం సేకరించడానికి కొనుగోలుదారు-విక్రేతల మధ్య సమావేశాలు జరుగుతున్నాయి. టీ ఎగుమతులు మరింత ఎక్కువ చేయడానికి అనుసరించాల్సిన చర్యలను సమావేశాల్లో చర్చిస్తున్నారు. ముఖ్యంగా ఇరాక్, సిరియా, సౌదీ అరేబియా, రష్యా లాంటి దేశాలకు ఎగుమతులు ఎక్కువ చేసే అంశంపై దృష్టి సారించారు. మలేషియాకు కూడా %దీవీ% ఉంది.

టీ ఎగుమతుల కోసం %=ఖణజ్రూ% రేటును కిలోకు రూ.6.70 గా నిర్ణయించడం జరిగింది. టీ బోర్డు అమలు చేసిన చర్యల వల్ల ధర పెరిగింది. గతంలో ధర కిలోకు రూ.3.60గా ఉండేది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2022 డిసెంబర్ వరకు 188.76 మిలియన్ కేజీల టీ ఎగుమతులు జరిగాయి. ఎగుమతుల విలువ %వి% 641.34 మిలియన్ డాలర్ల వరకు ఉంది. గత ఏడాదితో పోల్చి చూస్తే ఎగుమతులు 33.37 మిలియన్ కేజీల వృద్ధి ( 21.47% పెరుగుదల) నమోదు చేశాయి. ఎగుమతుల ద్వారా లభించిన ఆదాయం %వి% 70.93 మిలియన్ డాలర్ల మేరకు (12.43% వృద్ధి) పెరిగింది.

భారతీయ టీ బ్రాండింగ్ కోసం మీడియా ప్రచారాలు విస్తృతంగా జరుగుతున్నాయి. టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలు ఆధారంగా ప్రచార కార్యక్రమాలు రూపొందాయి.

టీ బోర్డు పాల్గొంటున్న అన్ని కార్యక్రమాల్లో ప్రత్యేక టీ లోగోలను ప్రముఖంగా ప్రదర్శిస్తున్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా లోగోలను ఉపయోగిస్తున్న వారిని టీ బోర్డు సన్మానిస్తోంది.

భారతదేశం దేశం నుంచి ఎగుమతి అవుతున్న టీ రకాల్లో డార్జిలింగ్ టీ ప్రత్యేక స్థానం కలిగి ఉంది. డార్జిలింగ్ టీ జిఐ గుర్తింపు పొందింది. నమోదు చేయబడింది. డార్జిలింగ్ జిల్లా కొండ ప్రాంతంలో 87 తేయాకు తోటల్లో డార్జిలింగ్ టీ సాగు అవుతోంది. 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల 70% కంటే ఎక్కువ పొదలను తేయాకు తోటలు కలిగి ఉంటాయి. తోటల వయస్సు ప్రభావం ఉత్పత్తిపై ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం డార్జిలింగ్ టీ ఉత్పత్తి 6-7 ఎం కేజీల మధ్య ఉంది. తక్కువ ధరకు నేపాల్ టీ లభించడం వల్ల ఎదురవుతున్న సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించడానికి టీ బోర్డు ప్రత్యేక కమిటీ ని ఏర్పాటు చేసింది. డార్జిలింగ్ టీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన కమిటీ లో డార్జిలింగ్ టీ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. సమస్యల పరిష్కారానికి అమలు చేయాల్సిన చర్యలను పరిశీలిస్తోంది. చౌకగా దిగుమతి చేసుకున్న టీ నాణ్యత తనిఖీల కోసం టీ బోర్డు , మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు తీసుకుంటోంది.

"టీ డెవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్ స్కీమ్, 2021-26"లో సవరణలు చేయాలని టీ బోర్డు సూచించింది. టీ పరిశ్రమ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని టీ బోర్డు సవరణలు ప్రతిపాదించింది. లబ్ధిదారుల ఎంపిక,గుర్తింపు, పంపిణీలో పారదర్శకత కోసం "సర్వీస్ ప్లస్ పోర్టల్" కింద ఆన్‌లైన్ విధానం అమలు జరుగుతున్నది.

వి-శాఖ సమాచారమ్

శుక్రవారం 03-03-2023

# చివరకు మిగిలేది

మీ నాన్న గారి జీవితం కంటే మీ జీవితం మెరుగ్గా ఉంటే మీరు అదృష్టవంతులే. కొంతమంది కోట్లు సంపాదిస్తారు. వారిలో కొందరు పూర్తిగా దివాళా తీస్తారు. మరి అలా దివాళా తీసిన వారు మీకు కనిపించరా?

మైక్రోసాఫ్ట్ అధినేత సత్యా నాదెళ్ళ వేల కోట్లు సంపాదించారు. కానీ వారికి పూర్తి అంగవైకల్యం ఉండి వీల్ చైర్ కు మాత్రమే పరిమితమైన కొడుకు ఉండేవాడు. అతను దాదాపు 25 సంవత్సరాలపాటు అలాగే జీవించి ఇటీవలే మరణించాడు. మరి వారికి వచ్చి న ఈ దురదృష్టం ఎందరికి తెలుసు?

అలాగే మాగుంట సుబ్బరామిరెడ్డి గారు వేల కోట్లు సంపాదించారు. వారికి మానసిక వికలాంగుడైన కొడుకు ఉండేవాడు. అతనికి అంగరంగ వైభవంగా పెళ్ళి చేశాడు. కానీ అది కూడా ఫలించలేదు.

మన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు కూడా వందల కోట్ల ధనము సంపాదించాడు. వారి మొదటి భార్య చనిపోతే ప్రేమ తో పట్టెడు అన్నం పెట్టే వాళ్లు లేరు. అలాగని రెండో పెళ్ళి చేసుకుంటే కుటుంబ కలహాలతో పదవీచ్యుతుడై మనస్తాపంతో చనిపోయాడు.

రేమాండ్స్ అధినేత విశ్వపతి సింఘానియా తన స్వశక్తితో రేమాండ్స్ కంపెనీ ని బాగా అభివృద్ధి చేశాడు, వేలకోట్ల ఆస్తులను తన పుత్రరత్నానికి బహుమతిగా ఇచ్చాడు. ఇంత చేస్తే ఆ పుత్రుడే వారిని తమ ఇంటి నుంచి బయటకు గెంటేశాడంటే ఎంత హృదయ విదారకంగా ఉంటుంది?

మనము ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదు. మనము ధర్మ మార్గంలో జీవిస్తూ ఉండటం ముఖ్యం. మన పిల్లలకు మరియు ఇతర కుటుంబ సభ్యులకు మంచి సంస్కారం అందించాలి. ఇలా ఉంటూ మన శక్తి మేరకు సంపాదిస్తూ వచ్చి న డబ్బును ఆస్తులను ఒక ధర్మకర్త వలె ఖర్చు పెట్టాలి. అప్పుడే ఆ డబ్బు సుఖమును తృప్తి ని ఇస్తుంది. ఇలా తృప్తి సుఖము ఉంటే అన్నీ ఉన్నట్లే. ఎంత సంపాదించాము అనేది ముఖ్యము కాదు.

ఇలా ఎంతో మంది ధనికులు చాలా బాధలు పడ్డారు. డబ్బు తనతో పాటు కొంత చెడును కూడా తీసుకుని వస్తుంది. డబ్బు ఉంటే అహంకారం వస్తుంది. ఆ అహంకారమే అన్ని అనర్థాలకు మూలకారణం అవుతుంది.

ఇలా ప్రతివారికీ ఏదో ఒక దురదృష్టం కూడా ఉంటుంది. కావున ఇతరుల ఆస్తులను గూర్చి అసూయ పడకూడదు.

ఎంత చెట్టుకు అంత గాలి ఉంటుంది. ఈ విషయం మరచిపోకూడదు.

మనకు ఉన్న దానితో సంతోషిస్తూ మన తెలివితేటలతో ఎక్కువ సంపాదించే కృషి చేయాలి.

మనకు మంచి ఆకలి వేస్తూ ఉండటం, ఆకలివేసినపుడు మంచి భోజనం, మంచి నిద్ర, ఒక ఇల్లు, సంఘంలో గౌరవప్రదమైన జీవితం జీవిస్తూ ఉంటే మనము చాలా ధనవంతులము, అదృష్ట వంతులము కూడా. దానికి తోడు ప్రశాంతమైన, ధర్మ మార్గంలో జీవనం. ఇవి ఉంటే అన్నీ ఉన్నట్లే.

ఎవరికీ ఎప్పుడూ సుఖాలు ఉండవు. సుఖపడిన వారు కష్టాలు పడతారు. కష్టపడిన వారు సుఖపడే అవకాశం కూడా ఉంటుంది. కష్టపడేవారు హాయిగా భోజనం చేసి హాయిగా నిద్రపోతారు. ఈ అవకాశం చాలా మంది ధనవంతులకు లేదు గదా.

ఏ కష్టాలు లేని వారి ఇంటి నుంచి గుప్పెడు బియ్యం తీసుకుని రాగలరా? ప్రయత్నించి చూడండి.

ఇలా అసూయ పడతారనే శేషప్ప కవిగారు సరళమైన తెలుగు పదాలతో ఇలా చెప్పారు.

"తల్లి గర్భము నుంచి ధనము తేడెవ్వడు వెళ్ళి పోయెడినాడు వెంటరాదు!

లక్షాధికారైన లవణమన్నమె గాని మెండు బంగారంబు మింగబోడు!"

ఏ వస్తువు అయినా తాత్కాలికంగా సుఖమును ఆనందమును ఇస్తుంది. సుదీర్ఘ కాలములో ఎన్ని ఎక్కువ వస్తువులు ఉంటే అంత ఎక్కువ అశాంతి ఉంటుంది. కావాలంటే మీరు కూడా సేకరించి చూడండి. ఎక్కువ డబ్బు సంపాదించినా కూడా అది కూడా అశాంతికి దారితీస్తుంది.

మన కోరికలే అన్ని దుఃఖాలకు మూలకారణం అని బుధ్ధుడు ఎప్పుడో చెప్పాడు. తక్కువ కోరిక లతో తృప్తిగా హాయిగా సమాజం లో గౌరవప్రదంగా జీవించడం చాలా అదృష్టం!

# కొత్త విధానంలోనే వసతి, లడ్డు టోకెన్లు: టీటీడీ ఈవో ధర్మారెడ్డి..!



**తిరుమల:** తిరుమలలో అక్రమార్కులకు చెక్ పెట్టేందుకు టీటీడీ కొత్త నిర్ణయాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా తీసుకుంటున్న చర్యలను ఈవో ధర్మారెడ్డి వివరించారు. వసతి..దర్శనం..లడ్డూ టోకెన్ల జారీ విషయంలో కొత్త పద్ధతి అమలు చేస్తున్నామని చెప్పారు. రేపటి నుంచి తిరుమలలో సాలకట్ల తెప్పోత్సవాలు జరగనున్నాయి. దీనికి సంబంధించి అధికారులు స్వామి పుష్కరిణిలో తెప్పల ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ ఉత్సవాలు జరిగే సమయంలో ఆర్జిత సేవలను రద్దు చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం భక్తుల రద్దీ తక్కువగా ఉండటంతో నిరీక్షణ లేకుండా నేరుగా శ్రీవారి దర్శనం అందుతోంది.

తిరమలలో తాజాగా అమలు చేస్తున్న నిర్ణయాలను టీటీడీ ఈవో ధర్మారెడ్డి వివరించారు. అందులో భాగంగా ఈ నెల 1వ తేదీ నుంచి అమలు చేస్తున్న "ఫేస్ రికగ్నిషన్" గురించి చెప్పుకొచ్చారు. భక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం అమల్లోకి తీసుకొచ్చామన్నారు. తిరుమల శ్రీవారి సర్వదర్శనం, లడ్డూ ప్రసాదం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో మరింత పారదర్శకత పెంచేందుకు వీలుగా తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. శ్రీవారిని దర్శించుకునే ప్రతి భక్తునికీ ముఖ గుర్తింపు చేసేలా అమలు చేస్తున్నామన్నారు. ఈ మేరకు రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్లే వారికి ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి లడ్డూలు జారీ చేస్తున్నారు.

దీనికి సంబంధించి ఈవో మరింత స్పష్టత ఇచ్చారు. "ఫేస్ రికగ్నిషన్" సత్ఫలితాలు ఇస్తోందని ధర్మారెడ్డి వెల్లడించారు. నూతన విధానం ద్వారా దళారీల బెడద తప్పిందన్నారు. సర్వదర్శనం భక్తులకు ఈ విధానం ద్వారానే ఉచిత లడ్డు టోకెన్లను జారీ చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ విధానంతో నిజమైన భక్తులే గదులు పొందుతున్నారని..భక్తులకు త్వరగతిన గదులు లభిస్తున్నాయని ఈవో వెల్లడించారు. గదులు రొటేషన్ చేసే విధానం కూడా ఆగిపోయిందని చెప్పారు.ప్రస్తుతం తిరుమలలో రద్దీ బాగా తగ్గింది. బుధవారం శ్రీవారిని 60,391 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ 3.67 కోట్ల ఆదాయం సమకూరింది. కంపార్ట్ మెంట్స్ లో భక్తుల నిరీక్షణ ఉండటం లేద. నేరుగా శ్రీవారి దర్శనం అందుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# సీతం రాజు కోసం జమ్మాన ప్రచారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకులు జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ తో కలిసి బూత్ స్థాయి ఇంఛార్జిస్ పి ఓ సి లతో నిర్వహించే సమావేశం నకు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది .ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న శాసన మండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యములో అమలు చేయబడిన అనేక సంక్షేమ పథకాలు సామాజిక అభివృద్ది కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి తోడ్పాటును ప్రచార కార్యక్రమాలలో సవివరముగా విద్యావంతులు గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది, మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వోట్ 1 గా సీతంరాజు సుధాకర్ గారి పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సమిష్టి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ విజయలక్ష్మి ,ఇచ్ఛాపురం మునిసిపల్ ఛైర్పర్సన్ రాజ్యలక్ష్మి , నియోజక వర్గ వై.ఎస్.ఆర్.పార్టీ బూత్ స్థాయి ఇంచార్జీస్, కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొనడం జరిగింది.

# 14 న విభిన్న ప్రతిభావంతులకు అగర్వాల్ మహాసభ వాకర్స్ పరికరాలు ఉచిత పంపిణీ




**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** సమాజ సేవలో ముందుండే అగర్వాల్ మహాసభ తాజాగా విభిన్న ప్రతిభావంతులకు (దివ్యాంగులకు) ఆపన్న హస్తం అందివ్వడానికి ఈ నెల 14న మహారాణిపేట రాజస్థానీ సాంస్కృతిక మండల్ భవనంలో జరిగే కార్యక్రమంలో వీల్ చైర్స్, వాకర్స్, వాకింగ్ స్టిక్స్ పరికరాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సంఘ అధ్యక్షుడు బిజేందర్ కుమార్ గుప్తా తెలియజేశారు. గురువారం ఉదయం రాజస్థానీ సాంస్కృతిక మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యులు సర్టిఫికేషన్ చేసిన అర్హత గల లబ్దిదారులకు 30 వీల్ చైర్స్, వంద వాకర్స్, 200 వాకింగ్ స్టిక్స్ ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సుమారు అయిదున్నర లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.లబ్దిదారులు ఈ నెల 10వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. లబ్దిదారులు సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంజయ్ అగర్వాల్ 92466 20123 నెంబరు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతోపాటు లబ్దిదారుని ఫొటో, ఆధార్ లేదా రేషన్ కార్డు జత చేయాలని తెలియజేశారు. వీల్ చైర్ బబ్దిదారులు దరఖాస్తు సహా జనవరి 2023 తరువాత ప్రభుత్వ వైద్యులు జారీ చేసిన సర్టిఫికేట్ విధిగా జత చేయాలన్నారు. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన పరికరాలు ఉచిత పంపిణీ ఉంటుదన్నారు. ఈనెల 10 తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఈ సేవా కార్యక్రమం తుది నిర్ణయం కమిటిదేనని గుప్తా స్పష్టం చేశారు.గడచిన రెండు దశాబ్దాలుగా అగర్వాల్ మహాసభ విశాఖ నగరంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని బిజేందర్ చెప్పారు. నగరంలో రామకృష్ణ బీచ్, వైఎంసీఏ, కైలాసగిరి, జూ పార్కు పూర్ణామార్కెట్ వద్ద తాగు నీటిని ఏర్పాటు చేసి 2007 నుండి విజయవంతంగా మెరుగైన సేవలను మహా సభ అందిస్తోందని వివరించారు. నిరంతర పర్యవేక్షణ కారణంగా ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. నక్కవానిపాలెం, మద్దిలపాలెంలో గల మున్సిపల్ పాఠశాలల్లో తమ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు.

ప్రేమ సమాజంలో గోశాల సెడ్ కూడా నిర్మించినట్లు చెప్పారు. ఇటీవల ప్రేమ సమాజం యువతి వివాహానికి అగర్వాల్ మహాసభ ఆర్థికంగా చేయూతనిచ్చిందని గుప్తా తెలియజేసారు. మిగతా వివరాలకు అగర్వాల్ మహాసభ విశాఖపట్నం వెబ్: www.agarwalmahasabha in ఇ-మెయిల్ agarwalmahasabhavsp@gmail.com 49-22-5, లలిత నగర్, శంకరమఠం రోడ్ విశాఖపట్నం -16 చిరునామాకు సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యదర్శి నాగ బోయిన నాగేశ్వరరావు, అగ్రవాల్ మహాసభ విశాఖ విభాగం వైస్ ప్రెసిడెంట్ కనోడియా సంజయ్, కార్యదర్శి దేవకీనందన్ ఖేమ్కా, జాయింట్ సెక్రెటరీ రవి సింఘాల్, కోశాధికారి విష్ణు పచేరియా, కార్యనిర్వాహక సభ్యులు అమన్ గార్గ్,అశోక్ కుమార్ అగర్వాల్ అకిషన్‌లాల్ అగర్వాల్ ,మనోజ్ బన్సల్ రాజేష్ భారతి ,రిషికేష్ మిట్టల్, సంజయ్ అగర్వాల్,సంజయ్ మిట్టల్ సంజయ్ తిక్మణి,సుశీల్ అగర్వాల్ పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు బూడి , గుడివాడ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ సమావేశాలకు విచ్చేసిన సీఎం జగన్ కు ఘన స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు.రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితరులు ఉన్నారు.

# నాటు తుపాకీతో భార్యను హత్య చేసిన భర్త ?

**జీకేవీధి, (విశాఖ సమాచారమ్):** గూడెం కొత్తవీధి మండలంలో దారుణం చోటు చేసుకుంది మండలం లోని మొండిగెడ్డ పంచాయతీ కేంద్రంలో ఉన్న గాలిమాను వీధిలో గబులంగి రామచంద్రరావు అనే వ్యక్తి, తన భార్య విజయను నాటు తుపాకీతో కాల్చి హత్య చేశాడు. ఈమేరకు స్థానికులు ఈ విషయాన్ని పోలీసు అధికారులకు సమాచారం అందించారు. అయితే ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేశంలో తేయాకు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు సమస్యల పరిష్కారానికి ప్రణాళిక

**విజయవాడ, (పీఐబీ):** దేశంలో తేయాకు దిగుబడి పెంచడానికి , భారతీయ టీ కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా చూసేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తేయాకు రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోంది.

ప్రపంచంలో తేయాకు ఉత్పత్తిలో భారతదేశం 2వ స్థానంలో ఉంది. బ్లాక్ టీ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచ స్థానంలో అగ్ర స్థానంలో ఉంది.1350 ఎం కేజీ ల తేయాకు ఉత్పత్తి అవుతోంది. దేశంలో అవసరాలు, ఎగుమతులకు సరిపోయే తేయాకు ఉత్పత్తి చేస్తున్న భారతదేశం తేయాకు రంగంలో స్వయం సమృద్ధి సాధించింది.

బ్లాక్ టీ వినియోగంలో భారతదేశం ప్రపంచంలో 2వ స్థానంలో ఉంది. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న బ్లాక్ టీలో 18% బ్లాక్ టీ భారతదేశంలో వినియోగిస్తున్నారు. టీ ఎగుమతుల్లో భారతదేశం ప్రపంచంలో 4వ స్థానంలో ఉంది. భారతదేశం నుంచి వివిధ రకాల టీ విదేశాలకు ఎగుమతి అవుతోంది. అనేక దేశాల ప్రజలు భారతీయ టీ రుచిని ఆస్వాదిస్తున్నారు.

భారతీయ తేయాకు పరిశ్రమలో దాదాపు 1.16 మిలియన్ల మంది కార్మికులు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. దాదాపు సమాన సంఖ్యలో ప్రజలు పరోక్షంగా తేయాకు రంగం ద్వారా ఉపాధి పొందుతున్నారు. .

దేశంలో ఉత్పత్తి అవుతున్న తేయాకులో దాదాపు 52% తేయాకును చిన్న తేయాకు సాగు దారులు ఉత్పత్తి చేస్తున్నారు. తేయాకు ఉత్పత్తి రంగంలో దాదాపు 2.30 లక్షల మంది చిన్న తేయాకు సాగుదారులు ఉన్నారు.

చిన్న తేయాకు సాగుదారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం క్రింది చర్యలు అమలు చేస్తోంది.

కేంద్ర ప్రభుత్వం టీ బోర్డు ద్వారా 352 స్వయం సహాయక బృందాలు, 440 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , 17 రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసింది.

నాణ్యత గల తేయాకు సేకరణ, సామర్థ్య పెంపుదల, పంటల సంరక్షణ కోసం ఎస్ టీ జీ ల సహకారం తో సదస్సులు సమావేశాలు జరిగాయి.

ఆకులు కత్తిరించడానికి, పంట వేయడానికి అవసరమైన యంత్రాలు సమకూర్చుకోవడానికి సహాయం.

వ్యవస్థాపకులు, నిరుద్యోగ యువతకు మినీ టీ ఫ్యాక్టరీలు స్థాపించడానికి సహకారం

తయారీదారులు, పెంపకందారుల మధ్య జరిగే పచ్చి ఆకుల లావాదేవీలకు తగిన ధర నిర్ణయించడం కోసం ధరల భాగస్వామ్య విధానంలో టీ బోర్డు టెండర్‌ను విడుదల చేసింది. శాస్త్రీయ పద్ధతిలో అమలు జరిగే ఈ ప్రక్రియ వల్ల పెద్ద సంఖ్యలో ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. చిన్న తేయాకు పెంపకందారులు వాస్తవిక ధరల సమాచారం, ఇతర సమాచారం తెలుసుకునేలా చూడడానికి "చాయ్ సహయోగ్" పేరుతో ఒక మొబైల్ యాప్ అందుబాటులోకి రానున్నది. ప్రస్తుతం యాప్ అభివృద్ధి దశలో ఉంది. పథకాన్ని రూపొందించింది.

2022-23 సంవత్సరంలో 2023 జనవరి వరకు ఈ పథకం కింద 3.25 కోట్ల రూపాయలను 2845 మంది లబ్ధిదారులకు అందించారు.

అంతర్జాతీయ మార్కెట్లో గట్టి పోటీ పోటీ ఎదుర్కొంటున్న భారత టీ ఎగుమతులు తనకంటూ ఒక సముచిత స్థానాన్ని సాధించాయి.2022-23 లో వివిధ భౌగోళిక-రాజకీయ, భౌగోళిక-ఆర్థిక, రవాణా రూపంలో సవాళ్లు ఎదురైనప్పటికీ %వి%883 మిలియన్ల విలువ చేసే భారత టీ ఎగుమతులు జరిగాయి. 95% మించి లక్ష్యాల మేరకు ఎగుమతులు జరిగే అవకాశం ఉందని అంచనా.ఎగుమతి చేయాల్సిన సరకు సరఫరాలో జరుగుతున్న జాప్యం, కంటైనర్ల లభ్యత మొదలైన సమస్యలు పరిష్కారం అయ్యాయి.

టీ పరిశ్రమకు సహాయం చేయడానికి ఈ క్రింది చర్యలు అమలు జరిగాయి:

విదేశాల్లో ఉన్న భారత రాయబార కేంద్రాల సహకారంతో మార్కెట్ సమాచారం సేకరించడానికి కొనుగోలుదారు-విక్రేతల మధ్య సమావేశాలు జరుగుతున్నాయి. టీ ఎగుమతులు మరింత ఎక్కువ చేయడానికి అనుసరించాల్సిన చర్యలను సమావేశాల్లో చర్చిస్తున్నారు. ముఖ్యంగా ఇరాక్, సిరియా, సౌదీ అరేబియా, రష్యా లాంటి దేశాలకు ఎగుమతులు ఎక్కువ చేసే అంశంపై దృష్టి సారించారు. మలేషియాకు కూడా %దీవీ% ఉంది.

టీ ఎగుమతుల కోసం %=ఛిణజ్ఞా% రేటును కిలోకు రూ.6.70 గా నిర్ణయించడం జరిగింది. టీ బోర్డు అమలు చేసిన చర్యల వల్ల ధర పెరిగింది. గతంలో ధర కిలోకు రూ.3.60గా ఉండేది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2022 డిసెంబర్ వరకు 188.76 మిలియన్ కేజీల టీ ఎగుమతులు జరిగాయి. ఎగుమతుల విలువ %వి% 641.34 మిలియన్ డాలర్ల వరకు ఉంది. గత ఏడాదితో పోల్చి చూస్తే ఎగుమతులు 33.37 మిలియన్ కేజీల వృద్ధి ( 21.47% పెరుగుదల) నమోదు చేశాయి. ఎగుమతుల ద్వారా లభించిన ఆదాయం %వి% 70.93 మిలియన్ డాలర్ల మేరకు (12.43% వృద్ధి) పెరిగింది.

భారతీయ టీ బ్రాండింగ్ కోసం మీడియా ప్రచారాలు విస్తృతంగా జరుగుతున్నాయి. టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలు ఆధారంగా ప్రచార కార్యక్రమాలు రూపొందాయి.

టీ బోర్డు పాల్గొంటున్న అన్ని కార్యక్రమాల్లో ప్రత్యేక టీ లోగోలను ప్రముఖంగా ప్రదర్శిస్తున్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా లోగోలను ఉపయోగిస్తున్న వారిని టీ బోర్డు సన్మానిస్తోంది.

భారతదేశం దేశం నుంచి ఎగుమతి అవుతున్న టీ రకాల్లో డార్జిలింగ్ టీ ప్రత్యేక స్థానం కలిగి ఉంది. డార్జిలింగ్ టీ జిఐ గుర్తింపు పొందింది. నమోదు చేయబడింది. డార్జిలింగ్ జిల్లా కొండ ప్రాంతంలో 87 తేయాకు తోటల్లో డార్జిలింగ్ టీ సాగు అవుతోంది. 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల 70% కంటే ఎక్కువ పొదలను తేయాకు తోటలు కలిగి ఉంటాయి. తోటల వయస్సు ప్రభావం ఉత్పత్తిపై ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం డార్జిలింగ్ టీ ఉత్పత్తి 6-7 ఎం కేజీల మధ్య ఉంది. తక్కువ ధరకు నేపాల్ టీ లభించడం వల్ల ఎదురవుతున్న సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించడానికి టీ బోర్డు ప్రత్యేక కమిటీ ని ఏర్పాటు చేసింది. డార్జిలింగ్ టీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన కమిటీ లో డార్జిలింగ్ టీ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. సమస్యల పరిష్కారానికి అమలు చేయాల్సిన చర్యలను పరిశీలిస్తోంది. చౌకగా దిగుమతి చేసుకున్న టీ నాణ్యత తనిఖీల కోసం టీ బోర్డు , మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు తీసుకుంటోంది.

"టీ డెవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్ స్కీమ్, 2021-26"లో సవరణలు చేయాలని టీ బోర్డు సూచించింది. టీ పరిశ్రమ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని టీ బోర్డు సవరణలు ప్రతిపాదించింది. లబ్ధిదారుల ఎంపిక,గుర్తింపు, పంపిణీలో పారదర్శకత కోసం "సర్వీస్ ప్లస్ పోర్టల్" కింద ఆన్‌లైన్ విధానం అమలు జరుగుతున్నది.

# ఎన్నికలకు పకడ్బంధీ ఏర్పాట్లు



**విజయనగరం:** ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పకడ్భంధీగా ఏర్పాట్లు చేయాలని, అధికారులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై తన ఛాంబర్‌లో నోడల్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మేన్‌పవర్ మేనేజ్‌మెంట్, ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్, మెటీరియల్ మేనేజ్‌మెంట్, బందోబస్తు, వెబ్‌కాస్టింగ్, మీడియా మేనేజ్‌మెంట్, మోడల్ కోడ్ అమలు తదితర అంశాలపై, సంబంధిత అధికారులతో సమీక్షించారు.

పోలింగ్ సిబ్బందిపై సమీక్షిస్తూ, ఓపిఓలుగా మహిళా ఉద్యోగులను నియమించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి, సిబ్బంది రవాణాకు ఇబ్బంది పడకుండా తగినన్ని వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ మడతపెట్టేవిధానంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఐదు అంతకంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లు ఉన్నచోట్ల, అదనంగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ బూత్ లోకి మీడియాకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న 72 పోలింగ్ కేంద్రాలనుంచీ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమును ఏర్పాటు చేసి, వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# టీచర్లకు అండగా టీడీపీ ఉంటుంది



యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తోన్న పాదయాత్ర 32వ రోజుకు చేరుకుంది. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని గుమ్మడివారి ఇండ్లు విడిది కేంద్రం నుంచి తిరిగి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా బందార్లపల్లెలో రోడ్లపై గుంతలున్నాయని, వీటివల్ల ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు చెప్పారు. గుంతలు పూడ్చకుండా రోడ్లు వేయడం, అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి జగన్ కు చేతకాదని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లు వేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

లోకేష్‌ను కలిసి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాదయాత్రలో ఉన్న లోకేష్ ను నోబుల్ టీచర్స్, యూటీఎఫ్ ప్రతినిధులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. సీపీఎస్ రద్దు విషయంలో మాట తప్పారని, ప్రాథమిక విద్య రెండు సంవత్సరాలకు, మాధ్యమిక విద్య మూడు సంవత్సరాలకు కుదించారని, దీనివల్ల విద్యాప్రమాణాలు దెబ్బతినే ప్రమాదముందంటూ ఆందోళన వెలిబుచ్చారు. ఇంతవరకు డీఎస్సీ నిర్వహించలేదని, ఒక కిలోమీటరు దూరంలోపు ఉన్న పాఠశాలలను విలీనం చేయడంవల్ల మారుమూల గ్రామాల్లోని పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే ప్రమాదముందన్నారు. 10 మంది విద్యార్థులకన్నా తక్కువ ఉన్న 1500 పాఠశాలలను నేడో, రేపో మూసేయాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు.

గురువులను దొంగలుగా చిత్రీకరిస్తున్నారు.. రాష్ట్రం ప్రభుత్వ ఉపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకుందని, డిమాండ్ల సాధన కోసం పోరాడుతుంటే వారిపై కేసులు బనాయించడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతెత్తి నిలదీసేవారిని రకరకాలుగా వేధించడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. భావి భారత పౌరులను తయారుచేసే గురువులను దొంగలుగా చిత్రీకరిస్తూ తప్పుడు కేసులు బనాయించడం చాలా దారుణమని నారా లోకేష్ మండిపడ్డారు. తన చరిత్రలో మద్యం దుకాణాలవద్ద ప్రభుత్వ టీచర్లను కాపలాగా పెట్టిన పనికిమాలిన ప్రభుత్వాన్ని తాను ఎన్నడూ చూడలేదన్నారు.

టీచర్లకు అండగా టీడీపీ ఉంటుంది హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఉపాధ్యాయులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై పెట్టిన కేసులను పూర్తిగా ఎత్తివేస్తామని, వారి న్యాయబద్ధమైన డిమాండ్లను కచ్చితంగా నెరవేరుస్తామన్నారు. వారిపై టీడీపీ ప్రభుత్వ అనవసర వేధింపులు, కక్ష సాధింపుల్లాంటివి ఉండవన్నారు. టీచర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను నెలకొల్పుతామన్నారు. 4వేల కిలోమీటర్ల పాదయాత్రను 400 రోజుల్లో పూర్తిచేసే ఉద్దేశంతో యువత ఎదుర్కొంటోన్న ప్రధాన సమస్యలను గుర్తిస్తూ లోకేష్ ఈ యాత్రను కొనసాగిస్తున్నారు. కుప్పంలో ప్రారంభమైన యాత్ర ఇచ్ఛాపురంలో ముగియనుంది.

# పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ తొలగింపు అవాస్తం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రతిపక్షం స్వార్థ పూరిత ప్రయోజనం కోరి చేస్తున్న దుష్ప్రచారంను పట్టణ ప్రజలు నమ్మవద్దు - స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. పార్వతీపురం టౌన్, బెలగాం రెండు రైల్వే స్టేషన్లు మన ప్రాంత ప్రజలకు మును ముందు కూడా సేవలు యదావిధిగా అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియజేసారు. రైల్వే ప్రాజెక్టులో బాగంగా దేశం మొత్తం 18 వందల పైగా రైల్వే స్టేషన్లు ఆధునీకరణలో భాగంగా బెలగాం స్టేషన్ అభివృద్ధి చేస్తున్నారే తప్ప టౌన్ స్టేషన్ తొలగింపు అవాస్తవం పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ తొలగింపు ప్రచారం పై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్గాల ముందే రైల్వే డిఆర్ఎం కి కాల్ చేసి మరీ ఇక్కడ జరుగుతున్న అసత్య ప్రచారం పై వివరణ అడిగి వాస్తవం వెల్లడి చేయడం జరిగినది. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రతిపక్ష నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం పై స్పందించి ప్రజలకు వాస్తవ విశయం తెలియ పరిచేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వాస్తవ విశయం మీడియా, పత్రికల ద్వారా తెలియచేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టౌన్ రైల్వే స్టేషన్ తొలగింపు అంటూ టిడిపి చేస్తున్న ప్రచారం అవాస్తవం. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి అసత్య ప్రచారాలను టిడిపి నాయకులు ద్వారపురెడ్డి జగదీష్ చేస్తున్నారు, ఆయన ఒక ఏంబిఏ గ్రాడ్యుయేట్ గా వాస్తవం తెలుసుకుని మాట్లాడాలి అని, రైల్వే స్టేషన్ తొలగింపు మేము చేస్తున్నాము అని మా అధినాయకులు, మా పై తప్పుడు ఆరోపణలు చేస్తు ఆయన అసత్య ప్రచారంను మేము పూర్తిగా ఖండిస్తున్నాం అని అస్సలు వాస్తవం మాట్లాడాలి అంటే వారి అధినాయకుడు చంద్రబాబే వారి కింద పని చేసే మీరు అంతా తప్పుడు అభిప్రాయంతో ఉన్నారు అని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారుపార్వతీపురం లో ఉన్న బెలగాం రెండో రేల్వే స్టేషన్ ఆధునీకరణ తప్ప తొలగింపు ఆలోచన మా ప్రభుత్వనికి మా నాయకులకు లేదు అన్నారు. అయిన ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉండదు అన్న విషయం ముందు తెలుసుకుని జగదీష్ మాట్లాడాలి అని ఎమ్మెల్యే తెలిపారు. టిడిపి చేస్తున్న అసత్య ప్రచరాలను ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే అలజంగి జోగారావు మీడియా ముఖంగా ప్రకటన చేసి వాస్తవం తెలియ చేయడం జరిగినది.

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సంఘ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని నవిరికాలిని ప్రజలతో నిరసన కార్యక్రమం చేపట్టారు . అనంతరం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ.. పెరిగిన గ్యాస్ ధరలు పేదల గుండెల్లో గుదిబండగా మారుతుందని మండిపడ్డారు. అధాని, అంబాని ల ఎదుగుదలపై ఉన్న శ్రద్ధ పేద ప్రజలపై చూపాలని చెప్పారు. గ్యాస్ ధరలు నియంత్రించి పోతే ప్రజలతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తున్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో జ్యోతి, రామలక్ష్మి కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలకు సకాలంలో టి కా లు అందజేయాలి



**పార్వతీపురం,వీరఘట్టం, (విశాఖ సమాచారమ్):** వీరఘట్టం, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరియు మండలంలో క్షేత్ర స్థాయిలో సార్వత్రిక టీకా కార్యక్రమాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. ఈ మేరకు ఆయన మండలంలో నడిమికెల్ల , విక్రంపురం గ్రామాల్లో చిన్న పిల్లల టీకా నిర్వహణను పర్యవేక్షణ చేసి , టీకా సూచనలు ఏ మేరకు అనుసరిస్తున్నారు మరియు సకాలంలో టీకా వేయబడినదీ అనే అంశాలను , రికార్డులను నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా వ్యాక్సిన్ వయల్స్ ఉపయోగించే సమయం , తేదీ ,అత్యవసర మందుల కిట్ , టీకా అర్హుల జాబితా , టీకా కార్డులో నమోదు తేదీలు మొదలగునవి టీకా కేంద్రంలో పరిశీలించి సిబ్బంది కి తగు సూచనలు చేశారు. అనంతరం వీరఘట్టం , బిటివాడ పి హెచ్ సి లను సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలను పరిశీలించి పురోగతి సాధించే దిశగా కృషి చేయాలన్నారు. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించారు. అక్కడకు చికిత్స కొరకు వచ్చిన గర్భిణీలతో మాట్లాడి తగు సూచనలు చేశారు. హై రిస్క్ గర్భిణీ లను ఎప్పటికప్పుడు గృహ సందర్శన లు చేయాలని వైద్య సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కె. ఉమామహేశ్వరి , ఎ. మనీషా సూపర్ వైజర్స్ , జిల్లా ఆఫీసు సిబ్బంది జయ గౌడ్ , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎమ్ ఎల్ సి ఎన్నికల నిర్వహణపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలన్నారు. జిల్లా లోని 15 మండలాల్లో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 23 నాటికి అర్హులైన పట్టభద్రుల ఓటర్లు 18,520 మంది ఉన్నారని వివరించారు. మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులతో పట్టభద్రుల ఓటరు జాబితా ప్రకారం అర్హులైన ఓటర్లకు ఇన్ఫర్మేషన్ స్లిప్ లను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఓటరు స్లిప్ ల పంపిణీ ప్రక్రియ 8వ తేదీతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 13 తేదీన ఉదయం గం.8 ల నుండి సాయంత్రం గం.4 ల వరకు పోలింగ్ జరగనున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలు పాటశాల, విద్యా సంస్థలు కాంపౌండ్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రతీ పోలింగ్ కేంద్రం బయట ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై అవగాహన వాల్ పోస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.మల్లేశ్వర రావు, బి జె పి పార్టీ ప్రతినిధి ద్వారపురెడ్డి శ్రీనివాస రావు, టి.డి.పి ప్రతినిధి గుట్టాపు వెంకట నాయుడు, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాస్, రెడ్డి లక్ష్మ నాయుడు, లోక్ సత్తా పార్టీ ప్రతినిధి కె.పాపారావు, తదితరులు, పాల్గొన్నారు.

# గిరి శిఖరాలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం ఐటిడిఏ సబ్ ప్లాన్ మండలాల్లోని గిరిశిఖర గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ను జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం ఆ పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్ తదితరులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి వేసవిలో ఐటీడీఏ మండలాల్లో నెలకొనే తాగునీటి సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో ఉన్న గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, పార్వతీపురం, సాలూరు, పాచిపెంట, మక్కువ తదితర మండలాల్లో కొన్ని గ్రామాల్లో గిరిజనులు తాగునీటికి వేసవిలో తీవ్ర ఇబ్బందులు పడుతుంటారన్నారు. ఈ ఏడాది అటువంటి పరిస్థితి లేకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వేసవిలో కలుషిత నీరు తాగి రోగాల బారిన పడుతుంటారన్నారు. నీటితోపాటు వేసవిలో వచ్చే రోగాల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి గిరిజన ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలన్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో కొన్ని గిరిజన కుటుంబాలు వేసవిలో ఆహార కొరతను ఎదుర్కొంటాయని, ఆయా కుటుంబాలు టెంక పిండి అంబలితో పాటు పలు కొన్నిరకాల అడవిలో దిరికే దుంపలను ఆహారంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని సందర్భాల్లో వాటి వలన తీవ్రత డయేరియా కు లోనవుతారన్నారు. అటువంటి వారికి ఆహార కొరత లేకుండా సహాయ సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా స్వచ్ఛమైన నీటిని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ఇప్పటికే తాగునీట్పై దృష్టి సారించామని, ఏ గ్రామాలైతే తాగునీటికి ఇబ్బందులు పడుతుంటాయో వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామన్నారు. వేసవి ఆరోగ్యం, ఆహార కొరతపై కూడా చర్యలు చేపడతామన్నారు.

# ప్రపంచ వినికిడి దినోత్సవం. (మార్చి 3)




ప్రపంచ వినికిడి దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీన నిర్వహించబడుతుంది. వినికిడి లోపానికి మెరుగైన చికిత్స, వినికిడి సంరక్షణకు తగిన సమాచారం గురించి ప్రజల్లో అవగాహన కలిగించడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు.

వినికిడి గురించి మానవాళికి ప్రచారం కలిగించడంకోనం ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007, మార్చి 3న ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 2016కి ముందు దీనిని అంతర్జాతీయ చెవి సంరక్షణ దినోత్సవం అని పిలిచేవారు.ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంధత్వం, చెవుడు నివారణ కార్యాలయం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యకలాపాలు జరుగుతాయి. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక థీమ్‌ను ఎంచుకుంటుంది. ఈ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలు, ప్రచార సామాగ్రిని అనేక భాషలలో తయారుచేసి, ఉచితంగా అందరికి అందుబాటులో ఉంచుతుంది. ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్యక్రమాలను సమన్వయం చేయడంతోపాటు, ఆయా కార్యక్రమాల నివేదికను తయారుచేస్తుంది. కొంత మంది రోజుకు ఒకసారైనా చెవును శుభ్రం చేసుకోనిదే నిద్రపోరు. వారికి చెవి సంరక్షణ పై ఎంతో శ్రద్ధ. అందుబాటులో ఉంటే దూదిపుల్లతోనో లేకుంటే పెన్నో, పెన్సిల్ నో చెవిలో పెట్టి అటు ఇటు తిప్పుతూ సుఖమైన అనుభూతికి లోనవుతుంటారు. కొందరు ఆడవారైతే తలపిన్నులను చెవి శుభ్రం చేసుకునేందుకు ఉపయోగిస్తున్నారు . చెవి సంరక్షణకు తెగ పాటుపడుతున్నామని ఫీలవుతున్న వీరు ముందు ముందు మాత్రం చెవి వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది.” మానవ శరీరం అనేక అవయువాల సమ్మిళితం. దాదాపు అన్ని అవయవాలను శుభ్రం చేసుకోవల్సిన బాధ్యత మన పై ఉంది. అయితే చెవి భాగాలకు మాత్రం ఓ ప్రత్యేక విశిష్టత ఉంది. ఆ విశిష్టత ఏంటంటే.. చెవులు తమలోని భాగాలను వాటంతట అవే శుభ్రం చేసుకుంటాయి. ‘చెవిని శుభ్రం చేస్తేనే కదా, లోపలి గుబిలి మొత్తం బయటకు పోతుంది’ అనుకుంటాం .., అయితే చెవిలో కొద్దిపాటిగా పేరుకునే గుబిలి, చీములు, పురుగులతో పాటు ఇతర దుమ్ము రేణువులను లోనికి వెళ్లకుండా అడ్డుకునేందుకు తోడ్పడుతుంది. అలాంటప్పుడు చెవిలో పేరుకున్న గుబిలి ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఏముంది. అందుకే చెవిని శుభ్రం చేసుకునే బృహత్తర కార్యక్రమం పై శ్రద్ధ తగ్గిస్తే మంచిది. చెవి దురదనిపిస్తే వైద్యులను సంప్రదించండి అంతే కాని పెన్నుతోనా, పక్కపిన్నుతోనో చెవిలో పెట్టి తిప్పుకోకండి. దూది పుల్లలు సైతం చెవి భాగాలకు హాని తలపెడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

## 13 ఏళ్లుగా భార్యను బయటకు రానివ్వని విజయనగరం లాయర్ భర్త



ఇటీవల బయటకు వస్తున్న కొన్ని ఉదంతాలను చూస్తే.. నిజంగా ఇలాంటివి జరుగుతున్నాయా? అని ముక్కున వేలేసుకునే పరిస్థితి. విన్నంతనే అస్సలు నమ్మలేని రీతిలో ఉన్న ఈ వ్యవహారం ఇప్పుడు షాకింగ్ గా మారింది. అదేమంటే.. ఒక భర్త తన భార్యను గడిచిన పదమూడేళ్లుగా ఇంట్లో నుంచి బయటకు రానివ్వని వైనం చోటు చేసుకుంది.

చివరకు భార్య తరపు కుటుంబీకులు కోర్టును ఆశ్రయించి ఆదేశాల్ని తీసుకురావటం ద్వారా ఆమె బయటకు వచ్చిన పరిస్థితి. ఈ అసాధారణ ఉదంతం విజయనగరం పట్టణంలో చోటు చేసుకోవటం గమనార్హం.

విజయనగరంలోని కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన వ్యక్తి న్యాయవాదిగా పని చేస్తుంటారు. అతడికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఒక మహిళతో 2008లో పెళ్లైంది. అనంతరం ప్రసవానికి పుట్టింటికి వచ్చిన ఆమె కుమార్తెకు జన్మనిచ్చిన తర్వాత అత్తారింటికి వచ్చేసింది.

కట్ చేస్తే.. గడిచిన పదమూడేళ్లుగా ఆమెను బయటకురానివ్వకపోవటం.. ఆమెకు ఇద్దరుపిల్లలు పుట్టినా.. ఆ విషయాల్నితెలీకుండా ఉన్న వైనంపై ఆమె తండ్రి మనోవ్యథకు గురై అనారోగ్యానికి గురయ్యారు. దీంతో.. అమ్మాయి తల్లి స్పందనకార్యక్రమంలో భాగంగా అనంత ఎస్పీ దీపికను కలిసి ఫిర్యాదు చేశారు.

దీంతో.. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు ఆ వ్యక్తి ఇంటికి వెళ్లగా.. కోర్టు ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. దీంతో.. వెనక్కి వచ్చిన పోలీసులు.. న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ ఉదంతం గురించి విన్నంతనే సదరు న్యాయమూర్తి ఇంట్లో తనిఖీ చేసేందుకు అనుమతులు ఇచ్చారు. కోర్టు ఆదేశాలను తీసుకెళ్లిన పోలీసులకు సదరు లాయర్ భర్త స్పందించకపోవటంతో కాసేపు ఆగిన తర్వాత ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించిన పోలీసులు.. తనిఖీలు నిర్వహించారు.

చివరకు ఆమెను ఇంట్లో నుంచి బయటకు తీసుకొచ్చారు. పదమూడేళ్ల తర్వాత తన తల్లిని సోదరుడ్ని కలిసిన వేళ.. ఆమె చాలా ఆనందానికి గురైంది. ఆమెను తీసుకొచ్చి కోర్టు ముందు హాజరుపరిచారు. ప్రస్తుతానికి ఆమెను తల్లిదండ్రులకు అప్పగించాలని.. ఈ రోజు (గురువారం) ఇరు కుటుంబాల వారిని న్యాయ సేవాధికార సంస్థ ఎదుట హాజరుపర్చాలని న్యాయమూర్తి సూచించారు. ఏమైనా.. పదమూడేళ్ల పాటు పుట్టింటి వారిని చూపించకుండా ఉండిపోయిన భర్త విషయంలో సదరు భార్య ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## నాణ్యమైన విద్యా బోధన అందించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులకు క్రమశిక్షణా తో కూడిన నాణ్యమైన విద్యా బోధనను అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జియ్యమ్మ వలస మండలం బొమ్మిక జగన్నాథ పురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు ను పరిశీలించారు. మెనూ ప్రకారం సక్రమంగా భోజనం అందిస్తున్నది, లేనిది వండిన వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు భోజనం పెట్టే ముందు నాణ్యతను, రుచిని పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అర్ ఓ ప్లాంట్ త్రాగు నీటి ని విద్యార్థులకు అందించాలని సూచించారు. వంట విషయంలో, ఆహార పదార్థాల భద్రత, వినియోగంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలి అన్నారు.

మానస సరోవర్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బొమ్మిక జగన్నాథ పురం లోని జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చెరువుల అభివృద్ధికి చేపడుతున్న మానస సరోవర్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెరువు అభివృద్ధి ప్రణాళికను డ్వామా పీడీ కె.రామచంద్ర రావు కలెక్టర్ కు వివరించారు. చెరువు భూగర్భంలోని మధ్య భాగంలో విగ్రహం ఏర్పాటుచేసి సుందరంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు కోరుతున్నట్లు పి.డి కలెక్టర్ దృష్టికితీసుకు వచ్చారు. చెరువుల అభివృద్ధి లక్ష్యం మేర పనులను గ్రామస్థుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, మండల విద్యాధికారి విజయ లక్ష్మి, ఎమ్ పి డి ఓ రమేష్, ఏ పి ఓ శ్రీనివాస రావు, పాటశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన నాయుడు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

## మణి భూషణ్ మన టౌన్ లో " స్మయన్ డెంటల్ " షూటింగ్ పూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు టీవీ టూరిజం ఆధ్వర్యం లో విశేష ఆదరణ పొందిన " మన టౌన్ లో " వెబ్ సీరీస్ లో భాగంగా, ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ దర్శకత్వం లో ఈరోజు " స్మయన్ డెంటల్ " క్లినిక్ నిర్వహిస్తున్న దంత వైద్య సేవ ల షూటింగ్ పూర్తి చేసారు. ఈ సందర్భంగా మణి భూషణ్ మాట్లాడుతూ టీవీ టూరిజం ద్వార విడుదలకు సిద్ధం కాబోతున్న ఈ ఎపిసోడ్ లో " స్మయన్ డెంటల్ " వారు సామాన్య మధ్య తరగతి దంత వైద్య సమస్యలకు , పిప్పిపన్ను , రూట్ కెనాల్ , పళ్ళ మార్పిడి , పళ్ళ శుభ్రత మొదలగు సేవలను అతి తక్కువ ధరకు అందిస్తూ సామజిక భాద్యత ను పాటిస్తున్న వారి సంస్థ ను అందరికి అందించే ప్రక్రియలో భాగంగా ఈ చిత్రాన్ని ప్రజల అవగాహన కోసం అందుబాటులోకి తీసుకు వస్తున్నట్టు, అందరు వారి సేవలు ఉపయోగించుకోవాలని ఉచిత కన్సల్టేషన్ కోసం 9848418582 నెంబర్ ద్వార బుక్ చేసుకోవచ్చని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో , అధునాతన పద్ధతి లో ప్రతి ఒక్కరి దంతసమస్యలకు పరిష్కారమార్గం చూపేదిశగా అడుగులు వేస్తున్నామని, దంత సమస్యలకు చిరునామా మా క్లినిక్ అని తెలిపారు . ఈ కార్యక్రమం లో హీరో నిర్మాత గుణాదిత్య , సీఈఓ సీత రామ స్వామి , ఎడిటర్ నీరజ , రిసెప్షన్ సంతోషి , పేషెంట్స్ ఇతురులు హాజరయ్యారు.

## కోర్టులో ప్రచారం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో వైసీపీ పార్టీ నుండి పోటీ చేస్తోన్న సీతంరాజు సుధాకర్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి పిలుపు మేరకు గాజువాక లీగల్ సెల్ ఆధ్వ ర్యంలో చేస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం గాజువాక కోర్టులో న్యాయవాదులను కలిసి సీతం రాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్య ర్థించారు. సీతంరాజు గెలిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్ష కార్యదర్శులు డేవిడ్ రాజు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో గాజువాక బార్ లో తిప్పల నాగిరెడ్డి గారు ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండి బోయిన లక్ష్మి, న్యాయవాదులు రమణ బాబు, మురళి మోహన్, బొక్క ప్రభాకర్, కాంతారావు, టి శ్రీనివాస్, వేణు, రామకృష్ణ, లీల హరిప్రసాద్ గిల్బర్స్, సీనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు జూనియర్ న్యాయ వాదులు పార్టీ సీనియర్ నాయకులు మంత్రి రాజశేఖర్, 72వ వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు), వెంపాడా అప్పారావు, అండి బోయిన అప్పారావు, మంత్రి శంకర నారాయణ, షౌకత్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానం... 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్ తొలగింపు



పాఠశాల మరియు ఉన్నత విద్య విధానం లో సంస్కరణలకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. కొత్త జాతీయ విద్యా విధానం తో దేశ వ్యాప్తంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. కొత్త జాతీయ విద్యా విధానం లో భాగంగా 3 ఏళ్లు ప్రీ స్కూల్ మరియు 12 ఏళ్లు స్కూల్ ఉంటుంది.

కొత్త విధానంలో భాగంగా 4 ఏళ్ల వయసులో నర్సరీ లో విద్యార్థిని జాయిన్ చేయాల్సి ఉంటుంది. 5 ఏళ్ల వయసులో జూనియర్ కేజీ.. 6 ఏళ్ల వయసులో సీనియర్ కేజీ.. 7 ఏళ్ల వయసులో 1వ తరగతి... 8 ఏళ్ల వయసులో 2వ తరగతి లో విద్యార్థుల ఉండాల్సి ఉంటుంది. తప్పనిసరిగా వయసును పరిగణలోకి తీసుకోనున్నారు.

9 ఏళ్ల వయసు లో 3వ తరగతి.. 10 ఏళ్ల వయసు లో 4వ తరగతి.. 11 ఏళ్ల వయసు లో 5వ తరగతి ని విద్యార్థి చదవాల్సి ఉంటుంది. అలా 15 సంవత్సరాల వయసు లో 9వ తరగతి.. 16 ఏళ్ల వయసు లో 10వ తరగతి చదవాల్సి ఉంటుంది. గతంలో మాదిరిగా 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్ కాకుండా రెగ్యులర్ పరీక్ష విధానం ను అమలు చేయబోతున్నారు.

9వ తరగతి నుండి 12వ తరగతి వరకు కూడా సెమిస్టర్ విధానంను అమలు చేయబోతున్నారు. 12వ తరగతికి బోర్డ్ ఎగ్జామ్ ను నిర్వహించబోతున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు స్కూల్ ఎడ్యుకేషన్ గా పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం 10వ తరగతి తర్వాత 11 మరియు 12వ క్లాస్ లను ఇంటర్మీడియట్ గా పరిగణిస్తున్నారు.

కొత్త విధానంలో 12వ తరగతి తర్వాత 3 సంవత్సరాల డిగ్రీ మరియు 4 సంవత్సరాల డిగ్రీ ఉంటుంది. గతంలో మూడు సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత మాత్రమే డిగ్రీ సర్టిఫికెట్ వచ్చేది. కానీ ఇప్పుడు 12వ తరగతి తర్వాత మొదటి సంవత్సరం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్.. రెండవ సంవత్సరం తర్వాత డిప్లొమా.. మూడవ సంవత్సరం కూడా పూర్తి చేస్తే డిగ్రీ పట్టా పొందవచ్చు.

మూడు సంవత్సరాల డిగ్రీ తర్వాత మరో ఏడాది కంటిన్యూ చేస్తే పీజీ కూడా పూర్తి అవుతుంది. నాలుగు ఏళ్ల డిగ్రీ కోర్సును పూర్తి చేస్తే నేరుగా పీ హెచ్ డి చేయవచ్చు. ఈ విధానంలో విద్యార్థులు మధ్యలో చదువు ఆపేసినా కూడా అప్పటి వరకు సర్టిఫికెట్ ను పొందవచ్చు. డిగ్రీని ఏ సంవత్సరంలో ఆపేసి మరో కోర్సును చేసుకోవచ్చు. ఆ తర్వాత మళ్లీ కంటిన్యూ చేసుకునే అవకాశం ఉంది. మొత్తానికి ప్రాథమిక విద్య నుండి మొదలుకుని ఉన్నత విద్య వరకు అన్ని చోట్ల కూడా మార్పులు చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ప్రతిభను మెరుగు పరచడం కోసం ఈ కొత్త విధానం ను అమలు చేస్తున్నారు.

## సమ్మిట్ పేరుతో భూములను కట్టబెట్టే చర్యలు చేపట్టవద్దు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 3,4 తేదీలలో విశాఖపట్నం ఆంధ్రయూనివర్శిటీ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ పెట్టుబడుల పారిశ్రామిక సమ్మిట్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఈ సమ్మిట్‌కి సుమారుగా 100కోట్ల రూ.ఖర్చు పెడుతున్నది. ఇప్పటికే విశాఖపట్నం అంతా విద్యుత్ కాంతులతో రంగురంగులతో ముస్తాబు చేసారు. నిజంగా పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తే సంతోషించవలసినదే. అయితే గత ప్రభుత్వాలు ఇటువంటి సమ్మిట్‌లు అనేకం నిర్వహించారు. వందల, వేలాది కోట్లు రూ. ఖర్చు చేసారు. ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. నిరుద్యోగులకు ఉపాధి దొరకలేదు.

వాస్తవంగా విశాఖపట్నం పారిశ్రామికంగా 40సం.రాల క్రితమే అభివృద్ధి చెందింది. విశాఖపట్నం పోర్టు, హిందూస్థాన్ షిప్‌యార్డు, హెచ్‌పిసిఎల్, బిహెచ్ఇఎల్, స్టీల్‌ప్లాంట్, హిందూస్థాన్ జింక్, ఎన్‌టిపిసి, రక్షణరంగం, ఎల్ఐసి, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, డిసిఐ మొదలగు ప్రభుత్వరంగ పరిశ్రమలు వచ్చాయి. ప్రైవేటు రంగంలో పోలిమర్స్, కోరమండల్, ఎస్.ఆర్, ఆటోనగర్, విశాఖ డైరీ, ఇండ్రస్టీయల్ ఎస్టేట్ ఇవి అన్నీ కూడా ప్రైవేట్‌రంగ పరిశ్రమలే. ఈ పరిశ్రమలో సుమారు 2లక్షలు మంది పర్మినెంట్, ఒక లక్ష మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తుండేవారు. గత ప్రభుత్వ కాలంలో గానీ నేటి రాష్ట్ర ప్రభుత్వ కాలంలో గానీ, ఒక్క ప్రభుత్వరంగ పరిశ్రమ రాలేదు. సరికదా ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమల మీద నేటి పాలకులు ప్రైవేటీకరణ దాడి చేస్తున్నారు.

విశాఖపట్నం హిందూస్థాన్ జింక్ మూసేసారు. దానివల్ల 3వేల మందికి ఉపాధి పోయింది. బిహెచ్ఇఎల్ ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నం జరిగాయి. కార్మికుల ప్రతిఘటన వలన ఆగింది. అయితే ఆ ఇండ్రస్టీయల్‌లో గతంలో 4వేల మంది పనిచేసేవారు. నేడు 1000 మంది పనిచేస్తున్నారు. విశాఖపట్నం పోర్టులో 18వేల మంది ఉద్యోగులు గతంలో ఉండేవారు. ఇప్పుడు 2,600మంది పనిచేస్తున్నారు. పోర్టులో 15 బెర్తులు ప్రైవేటుపరమైపోయాయి. ఇంకా గెస్ట్‌హౌస్‌లు, హాస్పిటల్, కళ్యాణమండపాలు, భూములు, ప్రైవేటువారికి అప్పజెప్పుతున్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డులో 8వేల మంది ఉద్యోగులు

ఉంటే నేడు 2500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. విశాఖస్టీల్‌లో 18500గతంలో వుంటే నేడు 15800కి వచ్చేసింది. ఈ విధంగా అన్నీ పరిశ్రమల పరిస్థితి ఇలానే వుంది. రక్షణరంగంలో 4వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. రైల్వేలో డీజిల్ షెడ్‌లో, ఇతర డిపార్ట్‌మెంట్‌లో వేలాది పోస్టులు ఖాళీగా వున్నాయి. విశాఖపట్నం ఆటోనగర్‌లో 20% పరిశ్రమలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఉన్న పరిశ్రమలు రక్షించుకుండా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా ఈనాటి ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి.

నేటికి అనేక వేల మంది నిరుద్యోగులు ఐటిఐ, డిప్లెమా, గ్యాడ్యుయేషన్, బిటెక్, ఎంటెక్‌లు చదువుకుని పొట్ట చేతిపట్టుకొని తిరుగుతున్నారు. ఉన్నా పరిశ్రమలలో ఉపాధి కల్పించకుండా ఖాళీలను భర్తీ చేయకుండా సమ్మిట్‌ల వలన ప్రయోజనం ఏమి ఉంది. వంద కోట్ల రూ.లు వృధా తప్ప.

ఇప్పటికి 750రోజుల నుండి స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నిరసన, నిరహార దీక్షాలు జరుపుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీ ఉద్యమానికి మద్దతు అంటూన్నారు తప్ప కేంద్రం దగ్గరకి వెళ్ళేటప్పటికి మాట రాని వారిగా మౌనం వహిస్తున్నారు. దోబూచులు ఆడుతున్నారు.

విశాఖపట్నం అభివృద్ధి జరగలాంటే ఉన్న పరిశ్రమలను రక్షించుకోవాలి. ఆంధ్రయూనివర్శిటీ నుండి అన్నీ ప్రభుత్వ శాఖల్లో ఉన్న వారి పర్మినెంట్ చేయడం, ఖాళీలు పూర్తి చేయడం పని ప్రభుత్వం చేయాలి. సమ్మిట్‌లు పెట్టి వేలాది ఎకరాలు ప్రైవేటు యాజమానులకు కట్టబెట్టే చర్యలను విడనాడాలి. అప్పుడే విశాఖపట్నం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. ప్రభుత్వాలు చేస్తున్న సమ్మిట్‌లన్నీ నీటి బుడగలే.

## ఉగాది గృహ నిర్మాణాల లక్ష్యాలు పూర్తి చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పేదలకు నిర్మిస్తున్న గృహాలకు నిర్దేశించిన ఉగాది లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా, కె.యస్.జవహర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిధ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ఇంటి పైకప్పు దశ వరకు నిర్మాణాలు జరిపి ఉగాదిలోగా 5లక్షల లక్ష్యం పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద నిర్మిస్తున్న ఇళ్ళకి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చెరువుల అభివృద్ధికి చేపడుతున్న మానస సరోవర్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ప్రాధాన్యతా భవనాలు పనుల పెండింగ్ బిల్లులను అప్ లోడ్ చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం లో భాగంగా ఉచితంగా డస్ట్ బిన్ ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి విష్ణు చరణ్ , జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్ , జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి రాజ్ కుమార్ , ఉద్యాన వన శాఖ సహాయ సంచాలకులు కె.సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వి.రమణ, జిల్లా పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా సూక్ష్మ నీటి సంస్థ అధికారి ఎల్.శ్రీనివాస రావు, ముఖ్య ప్రణాళికా అధికారి పి. వీర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ గొర్లి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల పూడేరు గ్రామ సచివాలయాన్ని అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరును అలాగే ప్రజలకు అందించే పథకాల్లో లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రతి ఒక్కరూ టైంకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని చెప్పడం జరిగింది.ఏ ఒక్క పథకంలో కూడా అలసత్వం ప్రదర్శించకుండా ప్రతి ఒక్క లబ్ధిదారుడికి గవర్నమెంట్ ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని చేరవేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కే ధర్మారావు, మండల ఇంజనీరింగ్ ఏఈ కుమార్ రాజా , సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దిబ్బపాలెం శ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేపీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం, దిబ్బపాలెం గ్రామంలోని శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా మాజీ శాసనసభ్యులు , నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొణతాల సావిత్రి- శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటిని బాలాజి, మళ్ళ అమ్మాజి, దాడి సత్తిబాబు,కాండ్రేగుల నాగేశ్వర రావు, మళ్ళ సురేష్, మండల తెలుగు యువత అద్యక్షుడు మరపురెడ్డి సత్యనారాయణ (MSN), తలారి లక్ష్మి ప్రసాద్, పెంటకోట హరి, సూరి శెట్టి నాగేశ్వర రావు, బుద్ధ గోవిందా, ఆళ్ల సత్తిబాబు, PVS నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రావికమతం గ్రామం లో అంగన్వాడీ టీచర్ మృతి

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండల అంగన్వాడి కేంద్రంలో కార్యకర్త ఉద్యోగం చేస్తున్న అమలకంటి సత్యవతి బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లేందుకు సిద్ధపడగా ఒక్కసారి అస్వస్థకు గురికావడంతో ఇంటి వద్ద కుప్పకూలిపోయింది.వెంటనే కుటుంబ సభ్యులు వైద్య సేవలు అందించే లోపు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# షుగర్ పేషెంట్స్.. ఈ ఆకుల రసం తాగితే మంచిది



డయాబెటిస్ ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. మన దేశంలో షుగర్ వ్యాధి వేగంగా పెరుగుతోంది. భారతదేశంలో 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న 77 మిలియన్ల మంది టైప్ 2 డయాబెటిస్, 25 మిలియన్ల మంది ప్రీడయాబెటిస్తో బాధపడుతున్నారని అంచనా. అందుకే మన దేశాన్ని.. డయాబెటిస్ రాజధానిగా పిలుస్తున్నారు. డయాబెటిస్ ఒకసారి వస్తే.. పూర్తిగా నయం కాదు. జీవితాంతం షుగర్ వ్యాధితో బతకాల్సిందే. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్లో లేకపోతే.. శరీరంలోని అవయవాలను దెబ్బతీస్తుంది. టైప్-2 డయాబెటిస్ ఉన్నవారిలో గుండె సంబంధిత సమస్యలు, స్ట్రోక్, కిడ్నీ సమస్యలు, కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకుంటే.. డయాబెటిస్ను కంట్రోల్లో ఉంచుకోవచ్చని నిపుణులు అంటున్నారు. షుగర్ను నియంత్రించడానికి కొన్ని సహజ పరిష్కారాలు ఉన్నాయని అన్నారు. మన చుట్టు పక్కల ఉండే మొక్కలు షుగర్ వ్యాధిని నియంత్రించడానికి సహాయపడతాయని అన్నారు.

**కరివేపాకు..** కూరలోనో, చారులోనో కరివేపాకు రాగానే తీసి పక్కన పెట్టేసే కరివేపాకు.. షుగర్ను కంట్రోల్ ఉంచడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కరివేపాకులో యాంటీ కార్సినోజెనిక్, యాంటీ ఇన్ఫమేటరీ, యాంటీ డయాబెటిక్, హెపటో ప్రొటెక్టివ్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మన కాలేయానికి రక్షణ కల్పిస్తాయి. ఒక పరిశోధన ప్రకారం, కరివేపాకులో యాంటీ-హైపర్గ్లైసీమిక్ మూలకాలు అధిక మొత్తంలో ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. కరివేపాకు షుగర్ పేషెంట్స్కు మేలు చేస్తుంది. కరివేపాకులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్లో ఉంచుతుంది. కరివేపాకు ఇన్సులిన్ను పెంచడానికి కూడా సహాయపడుతుంది. షుగర్తో బాధపడే వారు కరివేపాకు రసం తాగాలని నిపుణులు అంటున్నారు. కరివేపాకు తిన్నా మంచిదే.

**తులసి..** తులసిని ఆయుర్వేదంలో అత్యంత శక్తివంతమైన ఔషధంగా పరిగణిస్తారు. తులసి అనేక ఆరోగ్య సమస్య నుంచి రక్షణ ఇస్తుంది. తులసి వల్ల పాంక్రియాటిక్ బీటా కణాల పనితీరు, ఇన్సులిన్ స్రవించే విధానం మెరుగుపడుతుందని అధ్యయనాల్లో తేలింది. తులసి ఆకుల్లో హైపోగ్లైసీమిక్ లక్షణాలు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. డయాబెటిస్ను కంట్రోల్లో ఉంచడానికి తులసి గొప్ప ఔషధంలా పనిచేస్తుందని జర్నల్ ఆఫ్ ఎవిడెన్స్ ఆఫ్ బేస్డ్ కాంప్లిమెంటరీ అండ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అధ్యయనంలో పరిశోధకులు పేర్కొన్నారు. షుగర్ పేషెంట్స్ తులసి రసం తాగితే.. మంచిది.

**ఇన్సులిన్ ఆకు..** ఇన్సులిన్ ఆకులో ప్రోటీన్, టెర్పెనాయిడ్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు, ఆస్కార్బిక్ యాసిడ్, ఐరన్, బి-కెరోటిన్, కొరోసోలిక్ యాసిడ్ ఇంకా ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. ఇన్సులిన్ ఆకులో ఉండే..కొరోసోలిక్ యాసిడ్ ప్యాంక్రియాస్ నుంచి ఇన్సులిన్ ఎక్కువగా విడుదలయ్యేలా చేస్తుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గించడంలో బాగా పని చేస్తుంది. ఈ ఆకులో ఉన్న సహజ రసాయనం మానవ శరీరంలోని చక్కెరను గ్లైకోజెన్గా మారుస్తుంది. ప్రతి రోజూ ఇన్సులిన్ ఆకు తింటే.. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఈ ఆకు రసం తాగినా మంచిదే.

**మామిడి ఆకు..** మామిడి ఆకులలో మాంగిఫెరిన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ఆల్ఫా గ్లూకోసిడేస్ను నిరోధిస్తుంది. మాంగిఫైరిన్ ప్రేగులలో కార్బోహైడ్రేట్ జీవక్రియను తగ్గించడంలో సహాయపడుతుంది, రక్తంలో చక్కెర పెరుగుదలను నివారిస్తుంది. మామిడి ఆకులకు ఇన్సులిన్ని పెంచి గ్లూకోజ్ని నియంత్రించే శక్తి ఉంది. మామిడి ఆకులలో పెక్టిన్, విటమిన్ సి, ఫైబర్ కూడా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడానికి, కొలెస్ట్రాల్ కరిగించడానికి సహాయపడతాయి.

**జామఆకు..** జామ ఆకు రసం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. జామ ఆకు రసం ఆల్ఫా-గ్లూకోసిడేస్ చర్యను నిరోధించగలదని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది స్టార్చ్, ఇతర కార్బోహైడ్రేట్లను గ్లూకోజ్గా విచ్ఛిన్నం చేసే ఎంజైమ్. మీరు జామ ఆకులతో టీ తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు. జామ ఆకుల రసంలో.. యాంటీ-హైపర్గ్లైసీమిక్ లక్షణాలు ఉన్నాయని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను కంట్రోల్లో ఉంచుతాయి. దీనిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు మెండుగా ఉంటాయి. వీటితో పాటు పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు, ఫ్లేవనాయిడ్స్, టానిన్ కెమికల్స్ ఉంటాయి.

# ఈ 5 ఆహారాలు తింటే.. ఎప్పుడూ హ్యాపీగా, ఉల్లాసంగా ఉంటారు



ప్రస్తుతం చాలామంది అధిక ఒత్తిడి, నిరాశ, నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. పని ఒత్తిడి, లైఫ్స్టైల్, కుటుంబ పరిస్థితుల కారణంగా.. ఈ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. మన శరీరంలో సెరోటోనిన్ స్థాయిలు తక్కువగా ఉన్నా.. నిరాశ, ఆందోళన, నిద్రలేమి, అతిగా ఆలోచించడం, ప్రతికూల ఆలోచనలు, ఇతర మానసిక ఆరోగ్య పరిస్థితులకు కారణమవుతుంది. సెరోటోనిన్ అనేది మన మానసిక స్థితిని నియంత్రించే హార్మోన్. మన శరీరంలోని హార్మోన్లు మానసిక, శారీరక ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ఆరోగ్యకరమైన, సుదీర్ఘ జీవితాన్ని గడపడానికి సంతోషకరమైన మానసిక స్థితి చాలా ముఖ్యం. సెరోటోనిన్ న్యూరోట్రాన్స్మిటర్ హార్మన్ దీని కారణంగా.. మానసిక కల్లోలం మాత్రమే కాకుండా, ప్రవర్తనా ఆటంకాలను కూడా కలిగిస్తుంది. మన శరీరంలో సెరోటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని పెండచడానికి కొన్ని ఆహార పదార్థాలు ఉపకరిస్తాయి. అమినో యాసిడ్ ట్రిప్టోఫాన్ అధికంగా ఉండే ఆహారాలు సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచుతాయి.

**అరటిపండ్లు..** అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, విటమిన్-ఎ, బి, సి, విటమిన్ బి6 వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. మన శరీరం 5-HTPని ఉత్పత్తి చేయడానికి ట్రిప్టోఫాన్ను ఉపయోగిస్తుంది. ఇందులో సెరోటోనిన్, మెలటోనిన్ ఉంటాయి. ఈ రెండు మానసిక స్థితిన, నిద్రను మెరుగుపరుస్తాయి. నాడీ వ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడతాయి.

**బాదం..** బాదంలో ఫొలేట్, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. సెరోటోనిన్ హార్మోన్ ఉత్పత్తిలో మెగ్నీషియం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మన శరీరంలో హ్యాపీ హార్మన్లు పెంచడానికి మెదడును ప్రేరేపిస్తుంది. బాదంలో విటమిన్ B2, E పుష్కలంగా ఉంటాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

**ఏ2 మిల్క్..** A2 పాలు అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. ఆవు పాలలో బీటా కేసైన్ అనే ప్రొటీన్ ఉంటుంది. దీనిని A1, A2 అనే రెండు వర్గాలుగా విభజిస్తారు. A2 పాలలో బీటా కాసైన్ ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఈ A2 పాలలో ట్రిప్టోఫాన్, సెరోటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి చేసే అమినో యాసిడ్ మెండుగా ఉంటుంది. A2 పాలు తాగితే.. సెరోటోనిన్ ఉత్పత్తి పెరిగి మంచి నిద్ర, ఆరోగ్యకరమైన మానసిక స్థితి మీ సొంతం అవుతుంది.

**అనాసపండు..** అనాసపండులో ట్రిప్టోఫాన్ పుష్కలంగా ఉంటుంది, ఇది మెదడులో సెరోటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ఉత్తేజపరిచే బాధ్యత వహిస్తుంది. పైనాపిల్లో బ్రోమెలైన్ అనే ప్రొటీన్ మెండుగా ఉంటుంది. దీనిలో అత్యంత శక్తివంతమైన యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు ఉంటాయి. మీరు తరచుగా.. పైనాపిల్ పండును తీసుకుంటే సెరటోనిన్ హార్మోన్ పెరిగి, మన మనస్సును ఆనందంగా ఉంచుతుంది. ఒత్తిడి కూడా తగ్గుతుంది.

**సోయా ఉత్పత్తులు..** సోయా పాలు, సోయా చంక్స్, సోయా బీన్స్, టోఫు వంటి సోయా ఉత్పత్తులలో ట్రిప్టోఫాన్లు అధికంగా ఉంటాయి. వీటిని మీ డైట్లో చేర్చుకుంటే.. సెరోటోనిన్ స్థాయిలు పెరుగుతాయి.

మీ రెగ్యులర్ హెల్తీ కార్బోహైడ్రేట్ డైట్లో ఈ ఐదు సూపర్ఫుడ్లను యాడ్ చేసుకోండి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి.

# ఆస్తమా పేషెంట్స్ యాలకులు ఇలా తీసుకుంటే లక్షణాలు తగ్గుతాయ్..!



అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాలలో యాలకులు ఒకటి. భారతీయ వంట గదిలో యాలకులు కచ్చితంగా ఉండాల్సిందే. దీన్ని స్వీట్స్ రుచి, సువాసన పెంచడానికి ఎక్కువగా వాడుతుంటారు. మసాలా వంటకాల టేస్ట్ను ఇది పెంచుతుంది. యాలకులు సువాసనా, రుచీ కోసం మాత్రమే కాదు... వాటితో మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలూ పొందవచ్చు. వీటిలో విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. యాలకులు మన ఆహారంలో చేర్చుకుంటే.. కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు.

**ఈ పోషకాలు ఉంటాయి..** యాలకులలో విటమిన్లు, ఖనిజాలు మెండుగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ యాలకులలో కొవ్వు - 0.4 గ్రా, కార్బోహైడ్రేట్లు - 4.0 గ్రా, ఫైబర్ - 1.6 గ్రా, ప్రొటీన్ -0. 6 గ్రా, పొటాషియం -64.9 మి.గ్రా, కాల్షియం -22.2 మి.గ్రా, ఐరన్ -0.81 మి.గ్రా, మెగ్నీషియం -13.3 మి.గ్రా, ఫాస్పరస్ -10. 3 మీ.

**గుండె లయకు మంచిది..**

యాలకులలో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి గుండెకు మేలు చేసే ఎలక్ట్రోలైట్స్. రక్తంలోని ప్రధాన భాగాలలో పొటాషియం ఒకటి. శరీర ద్రవాలు, కణాల, హృదయ స్పందనను నియంత్రించడంలో యాలకులు సహాయపడతాయి. యాలకులలోని పోషకాలు శరీరంలోని రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఒక టీస్పూన్ తేనెలో యాలకుల పొడిని కలిపి రోజుకు రెండుసార్లు తీసుకుంటే మంచిది.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది..** యాలకులు ఆకలిని పెంచుతాయి. జీర్ణరసాల స్రావాలను ప్రేరేపించడం ద్వారా అవి మంచి జీర్ణక్రియకు తోడ్పడతాయి. యాలకులు జీర్ణవ్యవస్థకు సంబంధించిన అనేక రుగ్మతలను.. యాసిడ్ రిఫ్లెక్స్, ఛాతీలో మంట, డయేరియా వంటి వాటిని అరికడతాయి. ఎసిడిటీకి ఇది ఒక అద్భుతమైన ఔషధం. మీరు జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే.. యాలకుల గింజలను నోట్లో వేసుకుని నమలండి. లేదంటే.. మీ ఆహారంలో యాలకులు చేర్చుకోండి. యాలకుల టీ తాగినా మంచిదే..

**ఆస్తమా తగ్గిస్తుంది..** యాలకులను ఆస్తమాకు ఔషధంగా ఉపయోగిస్తారు. ఆస్తమాలో కనిపించే పిల్లికూతలు, దగ్గు, ఛాతీ పట్టేసినట్లు ఉండటం వంటి ఎన్నో లక్షణాలను దూరం చేస్తుంది. ఇది దగ్గు, బ్రోన్కైటిస్లో కూడా అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. ఊపిరితిత్తులకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, శ్వాస సంబంధిత సమస్యల బారిన పడకుండా కాపాడే శక్తి యాలకులకు ఉంది. ఊపిరితిత్తుల్లోని ఇన్ఫ్లమేషన్ను నివారిస్తాయి. యాలకుల ఎసెన్షియల్ ఆయిల్ మీ చేతి రుమాలులో వేసుకుని పీలిస్తే.. రిలీఫ్ ఇస్తుంది. మీ డైట్లో యాలకులు తరచుగా తీసుకున్నా మంచిదే.

**డీటాక్స్ చేస్తుంది..** యాలకులలో సమృద్ధిగా ఉండే మినరల్స్ రక్తంలోని టాక్సిన్స్, వ్యర్థాలను తొలగిస్తాయి. ఇవి ముఖ్యంగా, మూత్రపిండాల నుంచి యూరియా, కాల్షియంను నిర్మూలిస్తాయి. యాలకుల్లో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కారక కణాలు పెరగకుండా నిరోధిస్తాయి. వీటిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా కాపాడతాయి. మీ మార్నింగ్ టీలో యాలకుల గింజలు వేసుకుని తాగితే.. మీ బాడీ డీటాక్స్ అవుతుంది.

**జలుబు తగ్గిస్తుంది..** యాలకులు జలుబు, ఫ్లూని తగ్గించడంలో సహాయపడతాయి. మీరు జలుబుతో బాధపడుతుంటే.. మీ ఆహారంలో ఏలకులను చేర్చుకోవడం మంచిది. మీకు జలుబు లక్షణాలు ఉంటే రోజుకు రెండుసార్లు యాలకుల టీ తీసుకోమని సూచిస్తున్నారు.

**నోటి దుర్వసన మాయం..** యాలకుల్లో ఉండే ఔషధగుణాలు చెడు బ్యాక్టీరియాతో పోరాడతాయి. ఇవి నోటి దుర్వాసన తగ్గించి చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. నోటి పూతకు ఔషధంలా పనిచేస్తాయి. నోటి దుర్వాసన ఉన్నవారు భోజనం చేసిన తర్వాత ఏలకులను నమిలితే.. సమస్య పరిష్కారం అవుతుంది.

**రక్తహీనతకు చెక్..** యాలకులలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తహీనతతో బాధపడేవారికి... కోల్పోయిన విటమిన్లను తిరిగి నింపడంలో సహాయపడుతాయి. దీనిలో కాపర్, మాంగనీస్, రిబోఫ్లేవిన్ వంటి అవసరమైన పోషకాలు ఉంటాయి. ఇందులో నియాసిన్ కూడా ఉంటుంది, ఇది అలసట, బలహీనత వంటి రక్తహీనత లక్షణాలతో పోరాడుతుంది. వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఆరోగ్యకరమైన కణాల అభివృద్ధికి తోడ్పడతాయి. రోజూ పాలు తాగేటప్పుడు చిటికెడు యాలకుల పొడి, పావు టీస్పూన్ పసుపు కలిపి తీసుకోండి.

# కివీ పండు తింటే హైపర్టెన్షన్ తగ్గడంతో పాటు ఈ ప్రయోజనాలు ఉంటాయ్..!

కివీ.. ఇది విదేశీ పండైనా, ఇప్పుడు లోకల్లోనూ చాలా ఫేమస్ అయిపోయింది. కవీని చాలా మంది ఇష్టంగా తింటూ ఉంటారు. దీన్ని చైనీస్ గూస్బెర్రీ అని కూడా పిలుస్తారు. మన దేశంలో పుజీరకం కివి దొరుకుతుంది, ఇది పులుపు-తీపి కలగలిపిన రుచులలో ఉంటుంది. కివీలో విటమిన్లు A, E, C, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్, ఐరన్, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో మంచి మొత్తంలో విటమిన్ బి6 కూడా ఉంటుంది. ఒక కప్పు కివీ ముక్కలలో.. మనకు రోజుమొత్తం సరిపడా విటమిన్ సీ లభిస్తుంది. ఇది శరీరంలో కణజాలాల పెరుగుదలకు, మరమ్మత్తుకు చాలా అవసరం. కివీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. ఈ అద్భుతమైన పండును మీ ఆహారంలో చేర్చుకుంటే.. ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చు అని తెలుసుకోవాలి.

**బరువు కంట్రోల్లో ఉంటుంది..** కివీలో ఫైబర్ అధికంగా ఉంటుంది, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. మీడియం-సైజ్ కివిలో దాదాపు 50 కేలరీలు ఉంటాయి. కివీలోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యస్థకు మేలు చేస్తుంది. ఇది, కడుపు ఎక్కువసేపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఎక్కువ సేపు ఆకలి వేయదు. దీంతో, మీరు జంక్ ఫుడ్ ఎక్కువగా తినకుండా ఉంటారు. తద్వారా, బరువు కంట్రోల్లో ఉంటుంది.

**జీర్ణక్రియకు మంచిది..** ప్రతి 100 గ్రాముల



కివీలో 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మీరు రోజువారీ అవసరమైన ఫైబర్లో 12 శాతం. డైటరీ ఫైబర్ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉండటానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చేస్తుంది. ఈ పండులో ప్రొటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడే ఆక్టినిడిన్ అనే ప్రొటీయోలైటిక్ ఎంజైమ్ కూడా ఉంటుంది. ఫైబర్ మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలనూ దూరం చేస్తుంది.

**ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..** కివీ పండులో విటమిన్ సీ సమృద్ధిగా ఉంటుంది. కెనడియన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ అండ్ ఫార్మకాలజీ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, కివీ పండు తరచుగా తింటే.. రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం తగ్గుతుంది. కివీలోని విటమిన్ సీ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్గా పనిచేస్తుంది, ఇది వాపు, క్యాన్సర్కు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ను తొలగిస్తుంది.

**ప్రశాంతమైన నిద్ర..** కివీస్ నిద్రను ప్రేరేపించే సెరోటోనిన్ హార్మన్ ఉత్పత్తిని పెంచుతుంది. సెరోటోనిన్ అనేది మీ నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడే బ్రెయిన్ కెమికల్. కివీస్లోని యాంటీ ఇన్ఫమేటరీ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి కెరోటినాయిడ్స్ వంటివి కూడా నిద్రను ప్రోత్సహిస్తాయి.

**ఎముకలు దృఢంగా..** కివీ పండులో ఎముకలను బలోపేతం చేసే ఫొలేట్ ఉంటుంది. ఈ ఫొలేట్ ఎముక నిర్మాణానికి తోడ్పుడుతుంది. ఎముకల గట్టితనానికి కివీలోని విటమిన్ కే కూడా బాగా సహాయపడుతుంది. అందుకే గర్భిణిల డైట్లో కివీ పండును తీసుకోవడం చాలా మంచిది.

**ఆస్తమా పేషెంట్స్కు మంచిది..** కివిలో పెద్ద మొత్తంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. . విటమిన్ సి ఆస్తమా పేషెంట్స్లో శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తుంది. విటమిన్ సీ శ్వాసకోశ వ్యవస్థలో అలెర్జీలకు కారణం అయ్యే.. ఇన్ఫమేషన్ను తగ్గిస్తుంది. రక్తంలో రోగనిరోధక కణాల పనితీరును మెరుగుపరుస్తుంది.

**హైపర్టెన్షన్ కంట్రోల్లో ఉంటుంది..** ప్రస్తుతం మిలియన్లమంది హైపర్టెన్షన్తో బాధపడుతున్నారవు. కివీ పండులో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కివీ స్ట్రోక్, గుండె సమస్యలు, టైప్ 2 డైయాబెటిస్ వంటి సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

# కరివేపాకు రసంతో బోలెడు ప్రయోజనాలు

వంటి గదిలో కరివేపాకును విరివిగా వాడుతుంటారు మన భారతీయ మహిళలు. ఇంకా చెప్పుకోవాలంటే కరివేపాకు, కొత్తిమీర లేకుండా వంటలను పూర్తి చేయడం చాలా కష్టం. అయితే కొందరు కూరలు, టిఫిన్స్లో వచ్చే కరివేపాకును తినకుండా పక్కన పెడుతారు. వీటిని తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు తెలిస్తే ఇక మీదట ఎవరూ అలా చేయరు. ఈ కరివేపాకు ఆకులు మన జీర్ణక్రియను మెరుగుపరచడమే కాక శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వును కరిగిస్తాయి. ఇంకా మన కంటికి, గుండెకు కూడా చాలా మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కరివేపాకును కూరలలో తినడం కష్టంగా భావించినవారు దానిని జ్యూస్ రూపంలో కూడా తీసుకోవచ్చని వారు వివరిస్తున్నారు.

**తయారీ విధానం:** కరివేపాకు జ్యూస్ తయారు చేసేందుకు పెద్దగా ఇబ్బంది పడాల్సిన పని లేదు. తాజా, శుభ్రం చేసిన కరివేపాకులను మిక్సర్లో వేసి పేస్ట్ చేసుకోవాలి. వీలైతే కరివేపాకు ఆకులను మెత్తగా దంచినా పరవాలేదు. గ్రైండర్ లేదా మిక్సర్ లేనివారు ఒక గిన్నెలో వాటర్ పోసి కరివేపాకులను వేయాలి. గ్యాస్ మీద పెట్టి సన్నని మంట మీద 20 నిమిషాల పాటు మరిగించుకోవాలి. ఆకులు గోధుమ రంగులోకి మారాక నీటిని వడపోసి వేరుచేసుకోవాలి. అలా చేసినా మీకు కావలసిన కరివేపాకు జ్యూస్ రెడీ అవుతుంది.

**కరివేపాకు జ్యూస్ వలన కలిగే ప్రయోజనాలు:**

1. కరివేపాకు జ్యూస్ రెగ్యూలర్గా తీసుకోవడం వల్ల బాడీ డిటాక్స్ అవుతుంది. తద్వారా కడుపులో తిప్పడం, వికారం లాంటివి సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుంది.

2. కొవ్వు కరిగించడంలోనూ కరివేపాకు కీలకపాత్ర పోషిస్తుంది. కొవ్వు వలన రక్తం సరఫరా జరగదు. అలాంటప్పుడు కరివేపాకు తింటే, లేదా జ్యూస్ తాగితే మీ ఆరోగ్యానికి ప్లస్ పాయింట్ అవుతుంది.



3. అతి వేగంగా తినేవారికి అజీర్తి సమస్యలు తలెత్తుతాయి. అప్పుడు కరివేపాకు తినడం, కరివేపాకు జ్యూస్ తాగడం చేస్తే అజీర్తి సమస్య దూరం చేస్తుంది. జీర్ణక్రియ సరిగా జరిగి సమయానికి ఆకలి అవుతుంది.

5. బరువు తగ్గాలనుకునేవారు కరివేపాకు జ్యూస్ తగ్గడం వల్ల ప్రయోజనం ఉంటుంది. అందుకు తగ్గ శారీరక శ్రమ కూడా చేయాల్సి ఉంటుంది.

6. ఇంకో ముఖ్యమైన విషయం ఎంటంటే.. కరివేపాకు తినడం, జ్యూస్ తాగడం వలన జుట్టు సంబంధిత సమస్యలు కూడా దూరమవుతాయి.

7. కరివేపాకు రసాన్ని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది.

## వాహనదారులు ఐ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రోడ్ భద్రతా దృష్ట్యా జిల్లాలో గల అన్ని రకాల వాహన యజమానులకు రవాణా శాఖ తరపున క్రింది సూచనలు చేయడమైనది. అనకాపల్లి జిల్లాలో గల అన్ని వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవలసిందిగా కోరడమైనది. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు లేని వాహన యజమానులు ఏపీ ఆర్టీఏసిటిజన్.ఈప్రగతి. org అనే వెబ్సైట్ ద్వారా హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను బిగించేందుకు రిజిస్ట్రేషన్ చేసుకుని స్లాట్ నమోదు చేసుకునే సదుపాయం కలదు. అదేవిధంగా అందరు వాహన యజమానులు తమ వాహనాలకు వెనుక వైపు రిఫ్లెక్టివ్ టేపును తప్పని సరిగా అమర్చుకోవలసిందిగా కోరడమైనది. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు మరియు రెఫ్లెక్టివ్ టేపులు లేని వాహనాలపై మోటారు వాహన చట్టం ప్రకారము చర్యలు తీసుకోబడునని జిల్లా రవాణా శాఖ అధికారి ఎం వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గర్భిణీలకు అవసరమైన అన్ని పరీక్షలు పూర్తి స్థాయిలో అందించాలి




**పార్వతీపురం/పాలకొండ, (విశాఖ సమాచారమ్):** మండలంలో అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను , పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు.ఈ మేరకు అన్నవరం,బైటివాడ, వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. పట్టణ కేంద్రాలలో ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు.ఈ మేరకు ఆయన పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి ప్రగతి నివేదికలను పరిశీలించారు. ప్రతి బుధ , శని వారాల్లో నిర్వహించే సార్వత్రిక టీకా కార్యక్రమంలో నిర్దేశించిన సూచనలు తప్పకుండా పాటించాలని , గర్భిణీ లకు అవసరమైన అన్ని పరీక్షలు పూర్తి స్థాయిలో నిర్వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని , ఈ వివరాలను నమోదు చేయాలని , చిన్న పిల్లల్లో శ్వాస సంబంధిత వ్యాధులు గుర్తిస్తే వెంటనే చికిత్స అందించి తీవ్రతను బట్టి ఆసుపత్రికి , అత్యవసర సేవల విభాగానికి రిఫర్ చేయాలని ఈ అంశాలపై దృష్టి సారించడం ద్వారా మాతా శిశు మరణాలు నివారించవచ్చని సూచించారు.

అనంతరం పట్టణంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. విద్యార్థుల కు నిర్వహించిన హిమోగ్లోబిన్ పరీక్షల వివరాలను పరిశీలించారు. రక్త హీనత , పోషకాహారం , సీజనల్ వ్యాధులు , రోగ నిరోధక శక్తి పలు అంశాలపై డిఐఒ జగన్మోహనరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వి. కమల్ నాథ్ , డాక్టర్ బి. సౌజన్య , సూపర్ వైజర్స్ , ఆఫీసు సూపర్ వైజర్ జయాగౌడ్ , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కియారా అద్వానీ తో స్టేఫ్రీ చేతులు కలిపింది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టేఫ్రీ, మహిళల రుతుక్రమ పరిశుభ్రతలో భారతదేశంలోని ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటి ఈరోజు బాలీవుడ్ సూపర్‌స్టార్ మరియు ప్రముఖ యూత్ ఐకాన్ కియారా అద్వానీని బ్రాండ్ అంబాసిడర్‌గా పేర్కొంది మరియు స్టేఫ్రీ సెక్యూర్ ఎక్స్ ఎల్ ప్యాడ్‌ల కోసం దాని తాజా ప్రచారానికి ముఖం. కియారా అద్వానీ బ్రాండ్ యొక్క నీతి మరియు సూత్రాలను సూచిస్తుంది మరియు ఆధునిక భారతదేశంలోని మహిళలను ప్రతిబింబిస్తుంది.

మహిళా సాధికారత కోసం స్టేఫ్రీ ఎల్లప్పుడూ ఛాంపియన్‌గా ఉంటూ వారి ప్రయాణంలో వారికి వారి కలలను నెరవేర్చుకునే మద్దతునిస్తుంది. ఆర్థిక స్వాతంత్ర్యం కోసం యువతుల మార్గం తరచుగా సాఫీగా ఉండదు, వారు వివిధ సమస్యలు, వ్యక్తుల వైఖరులు మరియు వాస్తవికతలతో పాటు వారి కలలకు అడ్డంకులుగా వ్యవహరిస్తారు మరియు కొన్నిసార్లు అవకాశాలను కోల్పోయేలా చేస్తుంది. స్టేఫ్రీ సెక్యూర్ ఎక్స్ ఎల్ దాని ప్రత్యేకమైన లీక్‌లాక్ సాంకేతికతతో 12 గంటల వరకు లీకేజీ రక్షణను అందిస్తోంది. ఇది మహిళలకు ప్రతి క్షణాన్ని మెరుగుగా చేసుకునే అవకాశాన్ని అందిస్తుంది.

స్టేఫ్రీ ఎక్స్ ఎల్ తాజా మార్కెటింగ్ కేంపెయిన్ ని తయారు చేసిన డి డి బి ముద్ర ప్రకారం కీయారా ఏ ఇబ్బంది లేని మరియు ఏదైనా చేయగలం అన్న ఆత్మస్థైర్యం తో పాటు కలలు ఉన్న మరియు రోజంతా సంరక్షణ మరియు సౌకర్యాన్ని కోరుకునే మహిళా వ్యాపారవేత్తలని సూచిస్తుంది. ఇది స్టేఫ్రీ ఎక్స్ ఎల్ సెక్యూర్ తో 12 గంటల లీకేజ్ సంరక్షణ ని తన యొక్క ఎంపికగా అందిస్తుంది.

స్టేఫ్రీతో తన అనుబంధం గురించి వ్యాఖ్యానిస్తూ, కియారా అద్వాని "నేటి ఆధునిక మహిళలు ఆపలేని వారు మరియు నేటి మహిళ యొక్క స్ఫూర్తి, సంకల్పం మరియు ధైర్యాన్ని ఏదీ దెబ్బతీయదని నేను నిజంగా నమ్ముతున్నాను.

## ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి గెలుపు కోసం సురేంద్ర ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచినవేపాడ చిరంజీవి మాస్టర్ కి తమ మొదట ప్రాధాన్యత ఓటును బ్యాలెట్ లో రెండు కి ఎదురుగా ఒకటి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగులను, రిటైర్డ్ ఉద్యోగులను, ఓటు హక్కు కలిగిన వారినీ బీసీ సాధికారత తెలుగుదేశం రాష్ట్ర గవర కన్వీనర్ మల్ల సురేంద్ర ఇంటింటికి వెళ్లి కోరారు .ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు టిడిపి అభ్యర్థిని గెలిపించండి మేధావులు ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయండి. వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది పట్టభద్రులు ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం టిడిపి తోనే సాధ్యం, వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు చర్యలను వ్యతిరేకించడానికి శాసన మండల కి పోటీ చేస్తున్న చిరంజీవి మాస్టర్ నిగెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు, బడుగు బలహీన వర్గాల పిల్లలను విదేశీ విద్యకు దూరం చేసి రాష్ట్రంలో విద్య వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి అటు పట్టభద్రులు, ఇటు ఉపాధ్యాయులు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందనిఅన్నారు. ఈ కార్యక్రమంలోవేగి కృష్ణ, ఎండకుర్తి అప్పలరాజు, సరిగడం సంతారం, మళ్ళ వెంకట్రావు, ఎస్. భాను చందర్ (అఖి), నంద్యాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను జాబ్ క్యాలెండర్ పేరుతో మోసగించిన జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్న జగన్మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి ఆ వర్గాలను నట్టేట ముంచాడని మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. గురువారం జీవీఎంసీ గవరపాలెంహై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ లో భోజన విరామ సమయంలో తెలుగుదేశం పార్టీ శాసనమండలి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు కు విజయం చేకూర్చాలని ఆయన కోరారు.ఈ నాలుగు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని లక్షలాది రూపాయలు కోచింగ్ సెంటర్లకి వెళ్లి నిరుద్యోగ యువకులు శిక్షణ పొందిన ఒక్క డీఎస్సీ తీయకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని జగదీష్ అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఈ ప్రభుత్వాన్ని గెలిపిస్తే సిపిఎస్ రద్దు చేస్తారని, మెరుగైన పిఆర్సి ఇస్తారని, పెండింగ్లో ఉన్న డి ఏ లన్నీ ఇస్తారని ఎంతో గంపెడు ఆశలతో ఉద్యోగులందరూ ఓట్లు వేస్తే వాళ్లందరికీ నరకం చూపిస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రిని భారత దేశంలో ఎక్కడా చూడలేదని జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఉద్యోగులు ప్రతినెల దాచుకున్న పిఎఫ్ సొమ్ము వేలాది కోట్లు జగన్మోహన్ రెడ్డి పక్కదారి పట్టించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇప్పటికైనా శాసనమండలి లో విద్యావంతుడు, మేధావి సమస్యల మీద అవగాహన ఉన్న వేపాడ చిరంజీవి రావుకి ఒకటో ప్రాధాన్యత ఓటునివేసి అత్యధికమైన మెజారిటీతో గెలిపించవలసిందిగా ఉపాధ్యాయులను కోరారు. మీ తరపున గొంతుని వినిపించే అవకాశం చిరంజీవి రావు కి ఎలాగైనా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంతి ఉపాధ్యాయుల కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా నాయకుడు కాండ్రేగుల సత్యనారాయణ ,కొణతాల కారు బాబు, సాలాపు నాయుడు, శిలపరిశెట్టి భాస్కరరావు, వానపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి గురువారం ఉదయం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా..జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు.



నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం కింద చేపట్టిన లేఔట్లు, గృహ నిర్మాణ పనులుబీ రెవెన్యూ అంశాలకు సంబంధించి..రీ సర్వే, పీఓఎల్ఆర్, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ, స్పందన అర్జీల పరిష్కారంబీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి.. జాతీయ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ సంకల్పం, ఈ- క్రాప్ బుకింగ్ తదితర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..అధికారులతో మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం కింద చేపట్టిన రీ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. రెండో దశలో జిల్లాలో 87 గ్రామల్లో సర్వే పనులు చేపట్టడం జరిగిందని కలెక్టరు తెలిపారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్(పీఓఎల్ఆర్) రూపొందించే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, సీపీవో త్రినాథ్, ఎడీసీ సీహెచ్. నాగనరసింహరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్‌బీ ఏడీ సర్వేయర్ బి. లక్ష్మినారాయణ, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈలు కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు.

## గోపూజ చేసిన విజయేంద్ర సరస్వతీ మహాస్వామి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం లో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతి మహాస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం స్వామివారు గోపూజ నిర్వహించారు,ఆలయ మండపంలో స్వామీజీని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. తీర్థప్రసాదాలు స్వామీజీ అందజేశారు,కమిటీ సభ్యులను స్వామీజీ ఆశీర్వదించారు. చంద్రశేఖర్ కళ్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రవచనలు విన్నారు .ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్ కార్యదర్శి, కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, వచ్చు కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు, భక్తులు తదురు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వివిధ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించినందుకు ఆ శాఖ అధికారులను అభినందించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.కొన్ని ప్రాంతాల్లో ఆడవారిలో ఉన్న రక్తహీనత, స్పందన దరఖాస్తులు, జలజీవన్ మిషన్, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, గృహ నిర్మాణం, గ్రామ వార్డు సెక్రటేరియట్ల పనితీరుపై సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలలో జిల్లాని ముందు స్థానంలో ఉంచాలన్నారు. మండలంలోని సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో ఎక్కువగా పారిశుధ్యం, విద్యుచ్ఛక్తి, సచివాలయాల పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నందున వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పనులు వేగవంతం చేస్తే మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరామ్, పిడి డిఆర్డిఏ లక్ష్మీపతి, జి.ఎస్.వి.ఎస్. ప్రత్యేక అధికారి మంజులవాణి, ఎస్డీసీ రమామణి, ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, వ్యవసాయ అధికారి మోహన్ రావు మత్స్య శాఖాధికారి లక్ష్మణరావు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పివిఎన్ మాధవ్‌కి మద్దతుగా హుకుంపేట మండలంలో విస్తృత ప్రచారం



**పాడేరు/హుకుంపేట, (విశాఖ సమాచారమ్):** అత్యధిక మెజారిటీ తో పివిఎన్ మాధవ్ ని గెలిపించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు, గురువారం అరకువేలీ అసెంబ్లీ హుకుంపేట మండల కేంద్రంలో పలు పాఠశాలలు,జూనియర్ కళాశాల, కేజీ బిజీ పాఠశాలలు, బివికె పాఠశాలలు లో బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి హుకుంపేట మండల ఇంచార్జి రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కి బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ ని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు ,పట్టభద్రుల ఎన్నికల్లో 37 పోటీలో ఉన్నారు అని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో మరోసారి పివిఎన్ మాధవ్ ని మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నంబర్ లో 1 లో 1 ఒకటి వేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అయన కోరారు ,రాష్ట్ర అభివృద్ధికి బీజేపీతో సాధ్యం అని ఆయన అన్నారు, ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుండి బీజేపీ ప్రతినిధి గా పివిఎన్ మాధవ్ ని మరోసారి ఎన్నుకోవాలి అన్నారు,గిరిజన ప్రాంతాల్లో విజయనగరం నుండి రాజమండ్రి వరకు కలుపుతూ జాతీయ రహదారులు, మెడికల్ కళాశాల,17 ఎకలవ్య పాఠశాలలు మంజూరు, జిల్లాలో 140 వన్ ధన్ వికాస్ కేంద్రాలు మంజూరు గిరిజన యూనివర్సిటీ నిరుద్యోగ,యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కోసం కృషి చేశారని తెలిపారు రవికుమార్ పెనుమాక, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యుడు మినుములు గోపాల పాత్రుడు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య,పాడేరు బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు సురేష్ ,ఓబీసీ జిల్లా కార్యదర్శి కొండబాబు తదితరులు ప్రచారం చేశారు.

## గ్రామోద్ధరణే ధ్యేయం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం గొంప పొలిమేరల్లో కొలువైన శ్రీ భీమలింగేశ్వరస్వామి వారి కొండపైన ఒక వాటర్ ట్యాంక్ ని ఏర్పాటు చేసిన పైడిమాంబ ఎంప్లాయిస్ అసోసియేషన్.. ట్యాంక్ కు నాలుగు కుళాయి కనెక్షన్ ఇచ్చి, బాటసారులకు, గుడికెళ్లే భక్తులకు, త్రాగు నీరుకు గాను, కాళ్ళు చేతులు కడుక్కునే విధంగా ఏర్పాటు చేయడమైనది. ఈ యొక్క కార్యక్రమం ని పైడి మాంబ ఎంప్లాయిస్ఈ అసోసియేషన్ సంఘము ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, పెద్దలు చేతులు మీదగా ప్రారంభించడం జరిగింది.. ఈ ప్రారంభోత్సవం లో గ్రామ సర్పంచ్.... మరియు గ్రామ సెక్రటరీ, తదితర పెద్దలు పాల్గొన్నారు..

### రైతులు మరియు ఎఫ్‌పీఓలకు మద్దతు నందించేందుకు మరియు భారతదేశంలో వ్యవసాయ రంగ వృద్ధిని వేగవంతం చేసేందుకు సమర్థ్ కృషి కార్యక్రమం ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ ఇండియా

**బెంగళూరు, (విశాఖ సమాచారమ్):** ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నేడు ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా భారతీయ వ్యవసాయ సమాజాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు (ఎఫ్‌పీఓలు) కు జాతీయ మార్కెట్ అవకాశాలు అందించడంతో పాటుగా తమ వేదిక ద్వారా మరింతగా చర్చల శక్తిని అందించడం లక్ష్యంగా చేసుకున్నారు.

భారతీయ రైతులకు సాధికారితనందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, వ్యవసాయ రంగానికి తోడ్పాటునందిస్తూ ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ప్రోగ్రామ్, మార్కెట్ అవకాశాలను అందించడం తో పాటుగా రైతులకు సామర్థ్యం సైతం నిర్మించాలని కోరుకుంటుంది. అదనంగా, స్థిరంగా వారు ఎదిగేందుకు సహాయపడుతూనే, మార్కెట్‌కు సిద్ధంగా ఉండడానికి మరియు సంబంధితమైన భాగస్వామ్యాల ద్వారా ప్రధాన ఆర్థిక వ్యవస్థలో భాగం కావడానికి సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, రైతులు మరియు ఎఫ్‌పీఓలకు ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడానికి సాంకేతికత , ఉత్తమ పద్ధతులపై శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి చేస్తారు.

ఫ్లిప్‌కార్ట్ ఇండియాకు పలు పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థలతో చురుకైన భాగస్వామ్యాలు మరియు సహకారాలు ఉన్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్, బీహార్,గుజరాత్, హర్యానా, కర్నాటక, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణా మరియు పశ్చిమబెంగాల్ లాంటి రాష్ట్రాలలోని వ్యవసాయ శాఖలు ఉన్నాయి. వీటి ద్వారా తమ ఈ-కామర్స్ వేదికపై ఎఫ్‌పీఓలను చేర్చుకుంటున్నాయి. ఈ భాగస్వామ్యాల ద్వారా, ఫ్లిప్‌కార్ట్ ఇండియా తృణధాన్యాలు, పప్పులు, మసాలా దినుసులు నేరుగా రైతులు మరియు ఎఫ్‌పీఓల నుంచి సేకరిస్తుంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపునకు అందరూ కృషి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైఎస్ఆర్సిపి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ గెలుపునకు అందరూ కృషి చేయాలని అలాగే మొదట ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గ్రాడ్యుట్ టీచర్లకు విద్యార్థులకు అభ్యర్థించారు. గురువారం ఆమె విశాఖ తూర్పు నియోజకవర్గం ఎంవీపీ కాలనీలో సమత డిగ్రీ & పీజీ కాలేజీల లోని పట్టభద్రులను కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను గెలిపించాలని గ్రాడ్యు టీచర్లకు విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కూడా అవినీతికి ఆస్కారం లేకుండా ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇక్కడ వెనుకబడిన వర్గాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర పట్టుభద్రుల వైఎస్ఆర్సిపి తరుపున పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్ గెలుపుకు అందరూ కృషి చేయాలని తెలిపారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం : గంటి రవికుమార్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర అభివృద్ధి, పట్టభద్రుల, ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ఎజెండాగా ఎమ్ ఎల్ సీ ఎన్నికల బరిలో దిగినట్లు గంటి రవికుమార్ తెలిపారు. గురువారం విశాఖలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర లో ఉపాధి లేక అనేకమంది ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని తాను గెలిస్తే ప్రతీ పట్టభద్రునికి ఉద్యోగావకాశం లేదా స్వయం ఉపాధి కల్పించేదిశగా కృషిచేస్తానని తెలిపారు.అర్హత గల ప్రతీ అభ్యర్థికి సివిల్ సర్వీసెస్,గ్రూపు సర్వీసెస్ పరీక్షల్లో ఉతీర్ణులు అయ్యేలా ప్రత్యేక అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి సహకారమందిస్తానన్నారు. గిరిజన, మత్స్యకార పట్టభద్రులకు పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు.హెల్త్ కార్డులను ప్రతీ కార్పొరేట్ ఆసుపత్రులలో ఎటిఎం



కార్డులా పనిచేసేవిధంగా పోరాడతానని చెప్పారు. అశ్లీల వెబ్ సైట్లు, బెట్టింగ్ యాప్ లు,ప్రజల ప్రాణాలు తీస్తున్న లోన్ యాప్ లు నిరోధించేందుకు అలుపెరుగని పోరాటం చేస్తానని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే దుష్ఫలితాలు యువతకు వివరించేందుకు ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించి మేల్కొలుపుతానన్నారు.ఉత్తరాంధ్రలో ఐటీ పరిశ్రమల నెలకొల్పేందుకు,యువతకు ఉపాది కల్పించే వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషిచేస్తానని తెలిపారు.ఇప్పటి వరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల కోటాలో ఎన్నికైన ఎమ్ఎల్సీ లు పట్టభద్రులకు,ఉత్తరాంధ్రకు చేసిందేమి లేదని దుయ్యబట్టారు.ఈ నెల 3,4 తేదీల్లో విశాఖలో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 లో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇంతవరకు చేపట్టిన, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించాలని రవికుమార్ విజ్ఞప్తి చేసారు.ఉత్తరాంధ్ర పట్టభద్రులు విజ్ఞతతో అలోచించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడే విద్యాధికుడు, సామాన్యుని సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన తనను ఎన్నుకోవాలని అభ్యర్థించారు. ఈ నెల 13 న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో 13 వ స్థానంలో 1 ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని గంటి రవికుమార్ పట్టభద్రులను కోరారు.

# పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వైసిపి ప్రభుత్వం 50 కుటుంబాలకు పూర్తి అండగా నిలిచి వారి అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించే ప్రధాన బాధ్యత ప్రతీ ఒక్క గృహ సారథులుపై కలదని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు.మీ పరిధిలో గల ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వానికి అనుసంధానం చేసి వారందరికీ ఆసరాగా నిలవాలన్నదే ప్రతీ గృహ సారది యొక్క ప్రధాన కర్తవ్యంగా భావించాలి ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం పురపాలక సంఘం 10వ వార్డు సచివాలయం పరిధిలో గల 30వ వార్డు గృహ సారుదులతో ప్రత్యేక సమావేశమై వారి బాధ్యతలపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల వార్డు సచివాలయంల వారీగా గృహ సారదులతో వరుస పరిచయ సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు గురువారం నాడు బెలగాం ప్రాంతంలో సుందర నారాయణ పురం కాలనీలో 10వ వార్డు సచివాలయం నకు చెందిన 20వ వార్డు కన్వీనర్లు, గృహ సారథులు మరియు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన గృహసారదుల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొని గృహ సారథులను ఒక్కొక్కరిగా పరిచయం చేసుకొని వారి వివరాలను అడిగి తెలుసుకుని వారి యొక్క బాధ్యతలను, విధి విధానాలను పార్టీ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం పై కూలంకుషంగా వివరించడంతో పాటు ఈనెల 18వ తేదీ నుంచి గృహ సారథులు అంతా ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహించ బోయే "జగన్ అన్నే మా భవిష్యత్తు" ప్రచార కార్యక్రమం నిర్వహణపై అనుసరించాల్సిన విధి విధానాలపై వారికి సవివరంగా వివరించడం జరిగినది. పార్వతీపురం పురపాలక సంఘంలో వార్డు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు మీ మీ పరిధిలో గల ప్రతీ ఇంటి ఇంటికి వాలంటీర్ల సహకారంతో వెళ్లి వారి యొక్క అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం, అలానే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను కూడా వివరించడంతో పాటుగా ప్రత్యేకంగా వారికి ఈ మూడన్నరేళ్ళ కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలను వివరించి ప్రతీ కుటుంభం నుంచి ప్రజలందరి పూర్తి మద్దతు కోరుతూ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు వారి దీవెనలు అందివ్వాలి అని కోరాలన్నారు. రానున్న కాలంలో వైసీపీ పార్టీని మరింత బలోపేతం చేస్తూ వచ్చే ఏడాది రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించడమే ప్రధాన కర్తవ్యంగా చేసుకుని సీఎం వైఎస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకులపై కలదు అని అందుకు ముందుగానే పార్టీ కేడర్ అంతా సమాయత్తం అవ్వాలి అని మరీ ముఖ్యంగా రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలలో జోరుగా పాల్గొనాలి అని ఎమ్మెల్యే కేడర్ కు దిశా నిర్దేశనం చేయడం జరిగినది.ఈ పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జేసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, వార్డుల ఇంచార్జీలు చందాన ఆనంద్, గొళ్ళు పద్మావతి, వైసీపీ సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు అర్వీఎస్ కుమార్, బి ఆదినారాయణ, జక్కు చిన్నం నాయుడు, ఏం తవిటి నాయుడు, ఏం రాజేష్, నీరస త్రినాథ, బి సురేష్ వార్డు గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో 20 ఎకరాల జీడి మామిడి తోటలు దగ్ధం

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** చీమలపాడు పంచాయతీ అజయపురం నేరెళ్ల బంధ గ్రామల ఆదివాసి గిరిజను లకు చెందిన అడవికి సమీపంలో ఉన్న 20 ఎకరాల జీడి మామిడి తోటలు అగ్నిప్రమాదంలో ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి.ఆయా గ్రామాల గిరిజనులు కొంతకాలంగా జీడి మామిడి తోటలు పెంచుకొని జీవనం సాగిస్తున్నారు గుర్తుతెలియని వ్యక్తులు సిగరెట్ కాల్చి పారేయడంతో ఎండలు తీవ్రంగా కాయడంతో అడవి కాలి సమీపంలో ఉన్న జీడి మామిడి తోటలు కాలిపోయి ఉండవచ్చని గిరిజనులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో నేరేడు బంధకు చెందిన డిప్పల అప్పారావు కు చెందిన మూడు ఎకరాల జీడి తోట, అజయ్ పురం కు చెందిన వంతల రామదాసు, చిరంజీవి, ప్రకాశరావు,విజయ్ కుమార్, పాంగి సూరిబాబు,స్వామి, దాస్ లకు చెందిన జీడి మామిడి తోటలు కాలిపోయాయి కష్టపడి పెంచిన తోటలో అగ్నికి ఆహుతి కావడంతో గిరిజన రైతులు కన్నీరు మున్నీరు విలపిస్తున్నారు తక్షణమే రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు తోటలు సందర్శించి నష్టపరిహారం ఇవ్వాలని గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు ఐదవ సాధన కమిటీ సభ్యులు చంద్రరావు డిమాండ్ చేశారు.



# శ్రద్ధాంజలి

జననం (19-07-1969)



మరణం (01-03-2023)

**శ్రీమతి గూడూరు విశాలాక్షి గారు**

**జనహిత మ్యాట్రిమోని మేనేజర్, విశాఖపట్నం.**

**బుధవారం రాత్రి (01-03-2023) స్వర్గస్తులయ్యారు. ఆమె అకాల మరణానికి చింతిస్తున్నాము. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాము.**

**ఇట్లు**

**కుటుంబ సభ్యులు**

# మాన్య ,నేహాలకు విశిష్ట వనిత పురస్కారాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాకు చెందిన మాన్యా సంఘవి,కె. నేహా అక్షయ లకు విశిష్ట వనిత పురస్కారాలను ప్రధానం చేస్తున్నట్లు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం హెచ్ డ. కాలనీ బ్రాంచ్ నిర్వాహకురాలు బి. కే. రామేశ్వరి పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ నగరంలోని డాబా గార్డెన్స్ ప్రాంతంలో జరిగే కార్యక్రమంలో బహుభాషా నృత్య విభాగాల్లో అంతర్జాతీయ ఖ్యాతి నర్జించిన మాన్యా,, నేహాలకు విశాఖ జిల్లా ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. నేహా ఇటీవల న్యూఢిల్లీలో రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారత ప్రధాని ఎదుట బృంద నృత్యం చేయగా, మాన్యా సంఘవి ఇటీవల ఇండోనేషియా, సింగపూర్ దేశాల్లో నిర్వహించినటువంటి ఇంటర్నేషనల్ కల్చరల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో ఇండియా తరపున పాల్గొంది. విశాఖ స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కు చెందినటువంటి ఈ యువ నృత్య కళాకారులు గతంలో థాయిలాండ్ లో జరిగిన ఇంటర్నేషనల్ కల్చరల్ ఫెస్టివల్ లోను, న్యూఢిల్లీ, కర్ణాటక ,ఒడిస్సా ప్రాంతాల్లో జరిగిన జాతీయ గిరిజన నృత్యోత్సవాల్లోనూ పాల్గొని అనకాపల్లి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**విజయనగరం:** మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. మహిళా దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో తన ఛాంబర్లో గురువారం సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 8వ తేదీ హెూలీ సందర్భంగా సెలవు కావడంతో, 7వ తేదీనే జిల్లా కేంద్రంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించాలని సూచించారు. దీనిలో భాగంగా మానవ హారం, బాల్య వివాహాల నిరోదంపై వీధినాటికల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. 9వ తేదీన మండల స్థాయిలో మానవ హారాలు, మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని సూచించారు. అందుకుగాను మండలాల్లో 6వ తేదీనే సఖి గ్రూపు సభ్యులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి, 9వ తేదీన బహుమతి ప్రదానం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా, బాల్య వివాహాల నిరోదంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, జెడ్పి సిఇఓ ఎం.అశోక్కుమార్, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, డిఈఓ బి.లింగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488